నేటి కందం- నేటికి అందం

శ్రీరామ నవమి రోజున
నోరారా భజన చేసి నుతు లర్పింపన్
శ్రీరామచంద్ర భూపతి
తీరుగ మీ కందజేయు దివ్యాశీస్సుల్ !!

(శ్రీరామనవమి శుభాకాంక్షలు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

బస్సుల్లో పురుషులకు
భలే ఉచిత ప్రయాణం
ఎన్నికల్లో తమిళనాట
ఎరగామారే ఈయానం
అలవికాని హామీలతో
ఆర్థికంగా దివాలా
అభివృద్ధికి నిధులందక
ఆగమయి పోవాలా

చురక



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ శుక్రవారం 27-3-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:177 పేజీలు:6 వెల: రూ.1/-

## బీఆర్ఎస్ చేసిన అప్పుల భారాన్ని ఇంకా మోస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 26 గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటి వరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన నేడు(గురువారం) అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,50 0 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహాలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శిం చారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసం టూ చురకలు అంటించారు రేవంత్. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నా రని, దీనిపై విచారణ జరుగుతో ందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయి లను తామే చెల్లిస్తున్నా మని చెప్పారు రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు.



ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.

## సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్: మంత్రి తుమ్మల

భద్రాచలం, మార్చి 26: శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు.

అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరఫున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పా రు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదా రులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్త య్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభా వం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరా లను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాల యం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.

## అన్ని రాష్ట్రాల సీఎంలతో నేడు ప్రధాని భేటీ..

## ఇరాన్ యుద్ధం, దేశంలో పరిస్థితులపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 26 ఇరాన్ యుద్ధం, సంక్షోభం నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక భేటీ నిర్వహించనున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల సీఎంలతో శుక్రవారం మోదీ సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం ఆరున్నర గంటలకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సీఎంలతో చర్చించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశం జరగనుంది. పశ్చిమాసియా యుద్ధం ప్రపంచంతోపాటు ఇండియాను కూడా తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న సంగతి తెలిసిందే.

దేశంలో చమురు కొరత సహా అనేక ఇబ్బందులు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో యుద్ధం కారణంగా దేశంలో నెలకొన్న పరిస్థితులపై మోదీ చర్చిస్తారు. ఎలాంటి పరిస్థితుల్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండటం, తగిన ప్రణాళికలు రూపొందించడం, సరఫరా



మార్గాలు, చమురు భద్రత, విదేశాల్లో ఉన్న భారతీయుల రక్షణ వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు. రాష్ట్రాలు, కేంద్రం సమన్వయం, పరస్పర సహకారంతో టీమ్ ఇండియాగా, ఐక్యంగా ఉండాలని మోదీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అత్యవసర పరిస్తితుల్ని ఎదుర్కోవడం, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో స్థానిక స్థిరత్వం సాధించడంపై సమావేశం ఉంటుంది.

అయితే, ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు సంబంధించి సీఎంలు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం లేకపోవచ్చని తెలుస్తోంది. ఎన్నికల కోడ్ అమలులో ఉండటమే ఇందుకు కారణం. అయితే, ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలతో కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్‌లు ప్రత్యేకంగా సమావేశమవుతారు. కేంద్రం తీసుకోబోయే చర్యలను అధికారులకు వివరిస్తారు. దేశంలో తాజా పరిస్థితులపై ఈ సమావేశం తర్వాత ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## ఇరాన్‌కు ఎదురుదెబ్బ.. దాడిలో నేవీ చీఫ్ మృతి..

న్యూఢిల్లీ, మార్చి 26 ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) నేవీ చీఫ్ అలీరెజా తంగ్సిరిని ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు ఇజ్రాయెల్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ తీర ప్రాంత నగరమైన బందర్ అబ్బాస్‌పై జరిపిన దాడుల్లో అలీరెజాతో పాటు మరికొందరు సీనియర్ నౌకాదళ కమాండర్లు మృతి చెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఈ విషయంపై ఇరాన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు

2018 నుంచి అలీరెజా ఐఆర్‌జీసీ నేవీ చీఫ్ పదవిలో కొనసాగుతున్నారు. హోర్ముజ్ జలసంధి మూసివేతను ఆయనే పర్యవేక్షిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్-అమెరికా మధ్య ఒకవైపు చర్చలు జరుగుతుండగానే మరోవైపు దాడులు కూడా కొనసాగుతున్నాయి. పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది

తాజాగా ఇజ్రాయెల్‌లోని కెఫర్ ఖాసీం ప్రాంతంలో ఐదుగురు, టెల్ అవీవ్‌లో ఇద్దరు గాయపడ్డారు ఇజ్రాయెల్ సైనిక నియంత్రణ కేంద్రం, అణు మౌలిక సదుపాయలకు సంబంధించిన పరిశ్రమలపై దాడులు చేశామని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటన చేసింది.

## ఘోర రోడ్డు ప్రమాదం.. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి..

హైదరాబాద్, మార్చి 26ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో 13 మంది మృతిచెందడం, 20 మందికి తీవ్రగాయాలు కావడంపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు.

నిర్మల్ నుంచి నెల్లూరు వైపు బస్సు వెళుతున్న నేపథ్యంలో మృతిచెందిన, గాయపడిన వారి వివరాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని ఆజ్ఞాపించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ సీఎస్ సాయిప్రసాద్‌తో ఆయన మాట్లాడారు. ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కాగా, ఇవాళ(గురువారం) తెల్లవారుజామున తెలంగాణ రాష్ట్రం నిర్మల్ నుంచి ఏపీలోని నెల్లూరు వైపునకు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్దకు రాగానే కంకర లోడుతో వెళుతున్న టిప్పర్, హరికృష్ణ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఒక్కసారిగా ఢీకొన్నాయి.

ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమవ్వగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మార్కాపురం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, సవిత, రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు సహా పలువురు స్పందించారు.

## 2 రోజుల పాటు రాష్ట్రంలో వడగాడ్పులు.. విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

అమరావతి, మార్చి 26: దేశ వ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి. పలు రాష్ట్రాలలో 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక, ఆంధ్రప్రదేశ్‌లోనూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ పోతున్నాయి. మధ్యాహ్నం వేళల్లో వడగాడ్పులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు వడగాడ్పులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం(27-03-26) పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాలు, పోలవరం జిల్లా చింతూరు..

కూనవరం, వరరామచంద్రాపురం, కాకినాడ జిల్లా జగ్గం పేట, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ, ఎన్టీఆర్ జిల్లా జీ.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో తీవ్ర వడగాల్పులు (09) ప్రభావం చూపే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శుక్రవారం విజయనగరం జిల్లాలో 4 మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 3 మండలాలు, పోలవరం జిల్లాలోని 3 మండలాలు, కాకినాడ జిల్లాలో ఒక మండలం, తూర్పు గోదావరిలో 2 మండలాలు, ఏలూరులో 4 మండలాలు, కృష్ణాలో 2 మండలాలు, ఎన్టీఆర్‌లో 7 మండలాలు, గుంటూరులో ఒక మండలం, పల్నాడు జిల్లాలోని 5 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వెల్లడించారు.

శనివారం 90 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. నేడు కడప జిల్లాలోని కమలాపురంలో 40.7 డిగ్రీలు.. అనంతపురం జిల్లాలోని తెరన్నపల్లిలో 40.6 డిగ్రీలు, కృష్ణా జిల్లాలోని పెద్దపారుపూడిలో 40.5 డిగ్రీలు, నంద్యాల జిల్లాలోని కొత్తపల్లెలో 40.4 డిగ్రీలు, కర్నూలు జిల్లాలోని బస్తిపాడులో 40.3 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలని సూచించారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. చెవుల్లోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు.

## ప్రజలను మోసం చేయడానికే అమలు కాని హామీలిచ్చారా...

### -కాంగ్రెస్‌ను నిలదీసిన మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్, మార్చి 26 మాజీ మంత్రి, బీఆర్ఎస్ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ బీసీ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. గురువారం అసెంబ్లీలోపద్దు అంశంపై మాట్లాడారు. జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయి స్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం 9 ఏళ్లలో 45 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాజ్యసభకు ఇద్దరు బీసీ బిడ్డలను పంపిందని అన్నారు. గురుకుల స్కూల్స్, మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల ఏర్పాటు బీఆర్ఎస్ ఘనతేనని స్పష్టం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు ధర్నా చేస్తే అగ్రనాయకత్వం ఎం దుకు హాజరు కాలేదని ఆరోపిం చారు. ప్రజలను మోసం చేయడా నికే అమలుకు సాధ్యం కాని హామీ లిచ్చారా అంటూ నిలదీ శారు. 42 శాతం రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉంటే, బీసీ సబ్‌ప్లాన్ మీ చేతుల్లోనే ఉంది. బడ్జెట్‌లో రూ. 20 వేల కోట్ల కేటాయింపు మీ పరిధిలోనే ఉంది కదా ఎందుకు అమలు చేయడం లేదని ఎమ్మెల్యే తలసాని ప్రశ్నించారు. అంబేద్కర్ కల్పిం చిన హక్కుల కోసం పోరాడ తామని అన్నారు. రాష్ట్రంలో కులగణన పారదర్శకంగా జరపలేదని. బీసీ కమిషన్ రిపోర్ట్ నేటి వరకు పబ్లిక్ డొమెన్‌లో ఎందుకు పెట్టలేదని అన్నారు.

ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కేటాయింపులు, ఖర్చులకు పొంతనలేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు విదేశాలలో ఉన్నత విద్యకు ఒకొక్కరికి 20 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించామని, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీఅంబర్స్ మెంట్ ఇంకా చెల్లించలేదని విమర్శించారు.

## మార్కాపురం బస్సు ప్రమాదంపై కేంద్ర మంత్రుల స్పందన

హైదరాబాద్, మార్చి 26: ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాదంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు.

ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద ఈ రోజు(గురువారం) తెల్లవారుజామున ఘోర ప్రమా దం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగా యి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఇంధన నిల్వలు ఉన్నాయి.. ఆందోళన వద్దు: స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, మార్చి 26: రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్ల సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## శ్రీరామ నవమి శోభాయాత్రకు భారీ భద్రత..

## 3000 మంది పోలీసులతో బందోబస్తు

హైదరాబాద్, మార్చి 26 శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రకు నగర పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 3000 మంది పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్, గ్రే హౌండ్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఆక్టోపస్ బలగాలు మోహరించనున్నాయి. శోభయాత్ర మధ్యాహ్నం 1 గంటకు సీతారాం బాగ్ ఆలయం నుంచి ప్రారంభమవుతుంది. బోయిగూడా కమాన్, దూల్‌పేట్, జాలి హనుమాన్, పురానాపూల్, జుమ్మెరాత్ బజార్, చుడీబజార్, బేగంబజార్ ఛత్రి, సిద్ధంబర్ బజార్, పుత్లిబౌలి మార్గంగా హనుమాన్ టేక్డీ వరకు సుమారు 7 కిలోమీటర్ల మేర ఈ శోభాయాత్ర కొనసాగనుంది.



### 250 సీసీ కెమెరాలు

యాత్రలో లక్ష మందికి పైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. మొత్తం 250 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. అదనంగా డ్రోన్ల ద్వారా కూడా యాత్రను నిరంతరం పర్యవేక్షించనున్నారు. పాతబస్తీలోని సున్నిత ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచారు. శాంతి భద్రతలతో పాటు జీహెచ్‌ఎంసీ ఇతర శాఖలతో కలిసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

### ట్రాఫిక్ ఆంక్షలు

యాత్ర సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముఖ్యంగా పురానాపూల్, దూల్‌పేట్, బేగంబజార్, నాంపల్లి, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, సుల్తాన్ బజార్ ప్రాంతాల్లో వాహన రాకపోకలను పరిమితం చేశారు. పిక్‌పాకెట్, చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు జరగకుండా క్రైమ్ టీమ్‌లు, షీ టీమ్‌లను ఏర్పాటు చేశారు.

## శ్రీరామ కల్యాణ మహోత్సవానికి మహిళలకు గోరింటాకు



భూదాన్ పోచంపల్లి, మార్చి 26 : శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గోటి తలంబ్రాలు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా గురువారం మహిళా భక్తులు గోరింటాకును తెంచి రోకలితో నూరారు. ముత్తయిదువలకు పసుపు కుంకుమలు పెట్టి కాళ్లకు మైదాకు పారాణి పెట్టారు. పెద్దలతో పాటు చిన్నారులు సైతం మైదాకు నూరడంలో పాలుపంచుకున్నారు. శ్రీరామ జయ రామ జయ రామ అంటూ నామస్మరణ మారుమోగింది. దేవాలయంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గోటి తలంబ్రాల కార్యక్రమానికి మహిళా భక్తుల నుండి విశేష స్పందన లభిస్తుంది. భద్రాచలం మాదిరిగా యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో గోటి తలంబ్రాల కార్యక్రమం అందరిని ఆకట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బల్ల దుర్వాసులు, మహిళా ధర్మకర్తలు ఆడెపు ఎల్లమ్మ, గంజి చంద్రకళ, మహిళా భక్తులు పాల్గొన్నారు

# రామరాజ్య స్థాపనకు నాంది పలకాలి శ్రీ రామ నవమి వేదిక

## (27 మార్చి "శ్రీ రామ నవమి" పర్వదిన సందర్భంగా)

హిందూ క్యాలెండర్ వివరణ ప్రకారం త్రేతా యుగంలో చైత్రమాసంలో శుక్ల పక్షం నవమి తిథి పుణ్య గడియల్లో, అనగా 27 మార్చి 2026న శుభ గడియల్లో అయోధ్యలో శ్రీ రాముడు జన్మించడం జరిగిన శుభ సందర్భంగా "శ్రీ రామ నవమి" పర్వదినాన్ని వైభవంగా, భక్తి ప్రపత్తులతో నిర్వహించుకోవడం అనాదిగా ఆచరించబడుతున్నది. అయోధ్య పదానికి అర్థంగా 'అ' అనగా 'లేదు'అని, 'యోధ్య'అనగా 'సంఘర్షణ' అని, 'సంఘర్షణలు లేని ప్రదేశం' అని అర్థం చేసుకుంటున్నాం. ఈ రోజున పవిత్ర భావనలతో సీతారాముల మందిరాలకు వెళ్లి పూజలు చేయడం, స్వామి వాకడరి దీవెనలు పొందడం, భజనలు-కీర్తనలు పాడడం, సీతా రాముల కళ్యాణ వేడుకలు నిర్వహించడం, హనుమ, లక్ష్మణ సీతా సమేత రామచంద్ర స్వామి ఉత్సవ విగ్రహాలతో ఊరు వాడ ఊరేగింపులు నిర్వహించడం చూస్తూ ఉన్నాం. శ్రీ విష్ణువు లేదా శ్రీ కృష్ణుడు మరో మానవ అవతారంగా శ్రీ రాముడిగా భువిపైకి రావడం, తన జీవనశైలిగా పాటు విలువలకు కట్టుబడి జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడం ద్వారా మానవాళికి సరైన జీవన విధానాలను బోధించడం జరిగింది.

### శ్రీ రామ నవమి పర్వదినం :

శ్రీ రామ నవమికి ముందు నవరాత్రులను 'చైతన్య నవరాత్రులు'గా భక్తి శ్రద్ధలతో పాటించడం, రాముడి జన్మ స్థలమైన అయోధ్యలో ప్రధాన వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నది. అయోధ్యతో పాటు భద్రాచలం, రామేశ్వరం లాంటి పలు ప్రధాన సీతారాముల దేవాలయాల్లో కూడా రామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించడం, లక్షల్లో భక్తులు దర్శనాలకు క్యూ కట్టడం చూస్తున్నాం. మర్యాద పురుషోత్తముడిగా శ్రీ రాముడు మానవ రూపంలో దైవంగా మానవీయ విలువలను తను ఆచరించి మనకు సనాతన ధర్మాలను బోధించడం జరుగుతున్నది. శ్రీ రాముడి జీవితం 'మంచి' లేదా సన్మార్గం'కు ప్రతిరూపంగా, రావణుడి జీవితం 'చెడు' లేదా 'దుర్మార్గం' ప్రతిబింబించే విధంగా ఉండడం, రాముడి జీవితం 'చెడు పై మంచి విజయం'గా మనకు మార్గనిర్దేశనం చేస్తున్నది. రావణుడిపై రాముడి విజయం అమానవీయతపై మానవీయ విలువల విజయంగా కూడా భావిస్తున్నాం.

**రామ, సీత, దశరథ్, హనుమ, కౌసల్య పాత్రల వైశిష్ట్యం:**

శ్రీ రాముడి తండ్రి 'దశరథ్ (దశ ; రథ్ = పది రథాలు) అనగా సుసంపన్న జీవితాలకు పది ఇంద్రియాలను సూచిస్తున్నది. వీటిలో ఐదు కర్మేంద్రియాలు (మాట లేదా నోరు, చేతులు, కాళ్లు, విసర్జన కేంద్రాలు, సంతోనోత్పత్తి కేంద్రాలు), మరో ఐదు జ్ఞానేంద్రియాలు (చూపు, వాసన, వినికిడి, రుచి, స్పర్శ) అని తెలుసుకుంటూ, సమతుల జీవన గమనానికి ఈ పది ఇంద్రియాలను నియంత్రించుకోవడం నేర్చుకోవాలని సూచిస్తున్నది. రాముడి తల్లి 'కౌసల్య' అనగా 'అద్భుత నైపుణ్యాలు లేదా కౌశలాలు కలిగిన వారు' అని అర్థం చేసుకోవాలి. కౌసల్య బోధనలతో రాముడు అద్వితీయ జీవన కౌశలాలను నేర్చుకున్నట్లు తెలుసుకోవాలి. రాముడిని 'ఆత్మ' లేదా 'సోల్'గా, సీతను 'మనస్సు'గా, హనుమను 'భక్తి, క్రమశిక్షణ, స్వయం-అవగాహన'గా, రావణుడిని 'గర్వం లేదా అహంకారం'కి రూపమని భావిస్తారు. ఆత్మను మనస్సుతో ఏకం చేయడానికి (రాముడిలో సీతను ఏకం చేయడం) భక్తికి కట్టుబడిన హనుమ సహాయంతో రామణుడి అతి గర్వానికి తగు శాస్తి జరగడం, సీతారాములు ఇద్దరు ఒకటి కావడం జరిగింది.

**సత్య యుగం నుంచి కలియుగం వరకు.. :**

కాల చక్రంలో సత్య యుగంలో దేవుళ్లు, రాక్షసుల మధ్య యుద్ధాలు జరగడం, త్రేతాయుగంలో రెండు మహారాజ్యాల మధ్య పోరాటం జరగడం, ఆదర్శ రాముడి చేతుల్లో అనైతిక అసుర రావణుడి మరణం సంభవించడం చూసాం. ద్వాపరయుగంలో జగన్నాథుడి దర్శకత్వంలో ఒకే కుటుంబానికి చెందిన రెండు (పాండవులు, కౌరవులు) సోదర సమూహాల మధ్య యుద్ధం జరిగి దుర్మార్గపు ఆలోచనలపై సన్మార్గపు సదాలోచనలు గెలవడం జరిగింది. నేడు నడుస్తున్న కలియుగంలో వ్యక్తుల్లో గర్వం, దురాశ, అక్రమార్జన లాంటి దుర్గుణాలు మొలకెత్తి నిరంతరం అంతరంగాల్లో అంతర్యుద్ధం జరుగుతూ ఉన్నది. త్రేతాయుగంలో శ్రీ రామాయణం (రాముడి జీవన ప్రయాణం)లో బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధ, సుందర, యుద్ధ, ఉత్తర అనబడే ఏడు కాండలు ఉన్నాయని, అందుకోని ప్రతి పాత్ర మానవజాతికి సన్మార్గాలను చూపుతున్నాయని మనకు తెలుసు.

ప్రపంచ మానవాళికి అందిన అరుదైన అపూర్వ జీవనశైలి శాశ్వత నిఘంటువులుగా ఇతిహాసాలుగా శ్రీమద్ రామాయణం, భారత భాగవతాలు అందించబడ్డాయి. ప్రతి ఒక్కరు దేవుడిపై భక్తి, శ్రద్ధలతో సత్యధర్మ, క్రమశిక్షణ, సహృదయాలనే సుగుణాలను కలిగి తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవాలి, ఈ మార్గంలో శ్రీ రాముడు మనకు అదృశ్య చేయూతను ఇస్తున్నాడని నమ్ముతూ మన జీవనయానాలను కొనసాగిద్దాం, అశాంతికి తావు లేని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.



-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# పీఎం కిసాన్ ప్రారంభం నుంచి 22 విడతల్లో రూ. 4.27 లక్షల కోట్లు విడుదల చేసిన కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 26 సాగుభూమి ఉన్న రైతులకు ఆర్థికంగా చేదోడువాదోడుగా నిలిచేందుకు 2019 ఫిబ్రవరిలో పీఎం - కిసాన్ పథకాన్ని ప్రధానమంత్రి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఏటా రూ. 6,000 ఆర్థిక సాయాన్ని మూడు సమాన వాయిదాల్లో రైతుల ఆధార్‌తో అనుసంధానమై ఉన్న బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) విధానంలో ఈ ప్రక్రియ సాగుతుంది. ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి భారత ప్రభుత్వం 22 వాయిదాల్లో రూ. 4.27 లక్షల కోట్లకు పైగా నిధులను రైతులకు పంపిణీ చేసింది.

2025 నవంబర్ 19న పీఎం-కిసాన్ పథకం 21వ విడత విడుదల సందర్భంగా 9.35 కోట్లకు పైగా రైతులు లబ్ధి పొందారు.

పీఎం-కిసాన్ పథకం వల్ల రైతుల ఆదాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి సానుకూల ప్రభావం పడిందో వివరిస్తూ చేపట్టిన పలు అంచనాల అధ్యయనాల్లోని ముఖ్యాంశాలను ఇలా పేర్కొనవచ్చు:

అంతర్జాతీయ ఆహార విధాన పరిశోధన సంస్థ (ఐఎఫ్‌పీఆర్ఐ) 2019లో నిర్వహించిన ఒక స్వతంత్ర అధ్యయనం ప్రకారం.. పీఎం-కిసాన్ ద్వారా అందించిన నిధులు గ్రామీణ ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి. రైతులకు రుణ సంబంధిత పరిమితులను తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకాలపై పెట్టుబడులు పెరిగాయని ఈ అధ్యయనం విశ్లేషించింది. అంతేకాకుండా ఈ నిధులు రైతుల్లో సంకటం లేకుండా ప్రయోగాలకు ముందుకెళ్లగల సామర్థ్యాన్ని పెంచాయనీ వెల్లడించింది. దీంతో కొంత రిస్కుతో కూడుకున్నప్పటికీ ఉత్పాదకతను పెంచేలా ధైర్యంగా పెట్టుబడులు చేయగలుగుతున్నారని వివరించింది.

కిసాన్ కాల్ సెంటర్ల (కేసీసీ) ద్వారా ఒక సమగ్రమైన అభిప్రాయ సేకరణ యంత్రాంగాన్ని కూడా వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ అమలు చేస్తోంది. దీని సర్వేల ప్రకారం.. 93 శాతానికి పైగా రైతులు ఈ పథకం ద్వారా పొందుతున్న ప్రయోజనాలను వ్యవసాయ కార్యకలాపాల కోసం వినియోగించుకున్నట్టు స్పష్టమైంది.

పీఎం-కిసాన్ పథకం ఎలాంటి ప్రభావాన్ని చూపిందో మదింపు చేయడం కోసం.. నీతి ఆయోగ్‌కు చెందిన అభివృద్ధి పర్యవేక్షణ, మదింపు కార్యాలయం (డీఎంఈవో) ఒక అధ్యయనాన్ని నిర్వహించింది. సాగుభూమి ఉన్న రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయాన్ని అందించడం ద్వారా.. వారి ఆర్థిక స్థిరత్వాన్నీ, వ్యవసాయ ఉత్పాదకతనూ పెంపొందించాలన్న ప్రాథమిక లక్ష్యాన్ని ఈ పథకం విజయవంతంగా నెరవేరుస్తోందని ఈ అధ్యయనంలో స్పష్టమైంది. పెరుగుతున్న పెట్టుబడి వ్యయాలు, వాతావరణ అనిశ్చితుల దృష్ట్యా.. లబ్ధిదారులైన రైతుల్లో 92 శాతానికి పైగా ఈ ఆర్థిక సాయాన్ని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వంటి అత్యవసర వ్యవసాయ ఉత్పాదకాల కొనుగోలు కోసం వినియోగించారని ఈ అధ్యయనం వెల్లడించింది. అలాగే తమ వ్యవసాయ ఆదాయం పెరిగిందనీ, అలాగే పంట నష్టం లేదా వైద్యపరంగా అత్యవసర సమయాల్లో ప్రైవేటు అప్పులపై ఆధారపడడం బాగా తగ్గిందనీ దాదాపు 85 శాతం మంది రైతులు పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, లింగ సమానత్వం, సంస్థాగత పారదర్శకత వంటి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల దిశగా దేశ పురోగతికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతోందని ఈ అధ్యయనం నిరూపిస్తోంది.

పీఎం-కిసాన్ వెబ్‌సైట్‌లో రైతుల కోసం ప్రత్యేకంగా ఒక విభాగాన్ని (ఫార్మర్స్ కార్నర్) ఏర్పాటు చేశారు. దీని ద్వారా రైతులు తమకు రావాల్సిన ప్రయోజనాలు ఏ దశలో ఉన్నాయో తెలుసుకోవచ్చు. అలాగే వాయిదాల చెల్లింపు వివరాలనూ చూసుకోవచ్చు. అంతేకాకుండా రైతులు తమ అర్హతనూ, చెల్లింపుల స్థితినీ తెలుసుకోవడం కోసం వెబ్‌సైట్‌లో 'నో యువర్ స్టేటస్' అనే ప్రత్యేక ఫీచర్‌ను కూడా అందుబాటులో ఉంచారు. అలాగే రైతులు తమ సమీపంలోని ఉమ్మడి సేవా కేంద్రాలను (కామన్ సర్వీస్ సెంటర్లు) సందర్శించి కూడా తమకు రావాల్సిన ప్రయోజనాల స్థితినీ, వాయిదాల చెల్లింపుల వివరాలనూ తెలుసుకోవచ్చు.

ఈ పథకానికి ఉన్న భారీ లబ్ధిదారుల సంఖ్యను దృష్ట్యా.. వారి సందేహాలనూ, ఫిర్యాదులనూ తక్షణమే పరిష్కరించడం కోసం వాయిస్ ఆధారిత పీఎం-కిసాన్ ఏఐ చాట్‌బాట్‌ను సంబంధిత విభాగం రూపొందించింది. ఇది ఏ సమయంలోనైనా రైతులకు వారి సొంత భాషలోనే వేగవంతమైన, కచ్చితమైన, స్పష్టమైన సమాధానాలను అందిస్తూ.. ఈ వ్యవస్థను మరింత సులభంగా, రైతులకు అనుకూలంగా మార్చింది. వెబ్, మొబైల్ వంటి అన్ని వేదికల నుంచి ఇది అందుబాటులో ఉంటుంది. కిసాన్ ఇ-మిత్ర చాట్‌బాట్ ప్రస్తుతం ఇంగ్లిష్, హిందీ, ఒడియా, తమిళం, బెంగాలీ, మలయాళం, గుజరాతీ, పంజాబీ, కన్నడ, తెలుగు, మరాఠీ.. 11 భాషల్లో సేవలందిస్తోంది. ఇప్పటివరకు 53 లక్షల మందికి పైగా రైతులు అడిగిన 95 లక్షలకు పైగా సందేహాలను పరిష్కరించింది. అలాగే రైతుల ప్రయోజనం ఏ దశలో ఉందో తెలపడంతోపాటు చెల్లింపుల వివరాలను కూడా అందిస్తుంది.

పీఎం-కిసాన్ పథకంలో నమోదు చేసుకోవడానికి ఆధార్ సంఖ్య తప్పనిసరి. పథకం కింద ఉన్న లబ్ధిదారులంతా ఆధార్ ధ్రువీకరణ పొందినవారే. అలాగే ఆధార్ ప్రాతిపదికగా ఉన్న చెల్లింపు వ్యవస్థ విధానం ద్వారా.. లబ్ధిదారుల ఆధార్‌తో అనుసంధానమై ఉన్న బ్యాంకు ఖాతాల్లోకే నేరుగా చెల్లింపులన్నీ జరుగుతాయి.

బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసే ప్రక్రియను సులభతరం చేయడం కోసం - రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు, ఉమ్మడి సేవా కేంద్రాలు, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ.. అర్హులందరినీ పథకం పరిధిలోకి తెచ్చేలా, వ్యవసాయ శాఖ ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ రాంనాథ్ ఠాకూర్ లోక్‌సభలో ఇచ్చిన ఓ లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# అష్టమి పర్వదినంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఇంద్రకీలాద్రి,మార్చి 26 వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చైత్ర శుద్ధ అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం శ్రీ అమ్మవారి ప్రధాన ఆలయం ముందు ఉన్న రావిచెట్టు వద్ద కొలువై ఉన్న క్షేత్రపాలక శ్రీ ఆంజనేయస్వామికి విశేష అభిషేకం, నాగవల్లి దళార్చన వైభవంగా నిర్వహించారు.

ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైదిక క్రతువుల్లో దేవస్థానం ఈవో వీకే శీనానాయక్ పాల్గొన్నారు. అదేవిధంగా ఘాట్ రోడ్ ఆంజనేయస్వామి ఆలయంలోనూ, అమ్మవారి పాత మెట్ల వద్ద కొలువై ఉన్న ఆంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆధ్యాత్మికం, ఆహ్లాదం, అభివృద్ధిల మేలుకలయికగా ఇంద్రకీలాద్రి



ఇంద్రకీలాద్రి, మార్చి 26:ఇంద్రకీలాద్రి పుణ్యక్షేత్రాన్ని ఆధ్యాత్మికత, ఆహ్లాదం అభివృద్ధిల అద్భుత మేలుకలయికగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు. ముఖ్యమంత్రి దిశానిర్దేశం మేరకు, అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి లక్ష్మి పార్థసారథి భాస్కర్ ఆదేశాలతో ఒక ప్రత్యేక నిపుణుల బృందం శుక్రవారం ఇంద్రకీలాద్రిని సందర్శించింది. హైదరాబాద్‌లోని ప్రసిద్ధ 'కన్హా శాంతివనం' అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నిపుణులు డాక్టర్ రమాకాంత, శరవణన్, శరత్‌లతో పాటు అమరావతి అభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్ ఈ బృందంలో ఉన్నారు.

దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మానసిక ప్రశాంతతను అందించేలా కొండపై పచ్చదనాన్ని పెంపొందించడంపై ఈ బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఆలయ ఈవో శీనా నాయక్‌తో కలిసి నిపుణుల బృందం కింది ప్రాంతాల్లో పచ్చదనం పెంపుదలకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేసింది. శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయ పరిసరాలు. కనకదుర్గ నగర్ నుండి మహా మండపం వరకు ఉన్న మార్గం.

ఘాట్ రోడ్ రిటైనింగ్ వాల్ నుండి ప్రధాన ఆలయం వరకు. ఘాట్ రోడ్ దిగువ ప్రాంతం మౌనస్వామి ఆలయం వెనుక భాగం పరిశీలన చేశారు. ఆలయ ఈవో శీనా నాయక్ దేవస్థానం రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను బృందానికి వివరించారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇంద్రకీలాద్రిని ఒక పర్యావరణ హితమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చేందుకు నిపుణుల బృందం తమ సూచనలను అందజేయనుంది.

అత్యున్నత ప్రమాణాలతో ఇంద్రకీలాద్రి రూపురేఖలను మార్చి, భక్తులకు సరికొత్త అనుభూతిని అందించడమే లక్ష్యంగా ఈ పనులు సాగనున్నాయని, ఆలయ అభివృద్ధికి పలు సూచనలు చేస్తామని,తగు ప్రతిపాదనలతో దేవాదాయ కమిషనర్ దృష్టిలో ఉంచి సంయుక్తంగా ముందుకు సాగుతామని బృంద సభ్యులు తెలిపారు.

# ముగ్గురిపై జిల్లా బహిష్కరణ

కర్నూలు, మార్చి 26 జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా బహిష్కరణకు గురైన ఈ ముగ్గురు వ్యక్తులు కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు మండలం, పి. రుద్రవరం గ్రామంకు చెందిన వారు. 1) మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు, 2) కుర్వ మధు ఏ పుండుకూర మధు, 3) మిట్టగేరి కుర్వ మధసూధన్ ఏమధు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో ఈ ముగ్గురిపై కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి గురువారం జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను జారీ చేశారు.

కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ లో మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు పై రౌడీషీట్ నెంబర్ 140 ఉంది. కుర్వ మధు పై రౌడీషీట్ నెంబర్ 141 ఉంది. క్రిమినల్ కేసులలో నిందితులుగా ఉన్నారు. ఈ వ్యక్తులు గతంలో తీవ్రమైన నేరాలకు, ముఖ్యంగా హత్యలకు సంబంధించిన కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించినందున , ప్రజల్లో భయాందోళనలు సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో చట్టపరమైన నిబంధనల ప్రకారం జిల్లా బహిష్కరణ విధించినట్లు తెలిపారు.

పై తెలిపిన కేసుల్లో పలు మార్లు రిమాండ్ కు వెళ్లినప్పటికీ కూడా వీరి ప్రవర్తనలో ఎటువంటిమార్పు రాకపోగా, మరి ఎక్కువగా వివిధ రకాల కేసులలో పాల్గొంటున్నారని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ యొక్క ప్రతిపాదనల మేరకు వీరి యొక్క క్రిమినల్ రికార్డులను నిశితంగా పరిశీలించిన మీదట జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ముగ్గురి పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత లిగిన ఎనిమిది మంది పై 1)వడ్డే రామాంజనేయులు, 2) పటాన్ ఇమ్రాన్ ఖాన్, 3) వడ్డే తులసి కుమార్, 4) వడ్డే రేవంత్ కుమార్, 5) వడ్డే శివ కుమార్, 6) మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు, 7) కుర్వ మధు ఏ పుండుకూర మధు, 8) మిట్టగేరి కుర్వ మధసూధన్ ఏమధు, జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలుగజేసే వారి పై ఇలాంటి చర్యలు కొనసాగుతాయని,

అరాచక శక్తులుగా మారి , ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలుగ జేసే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అటువంటి వారి పై జిల్లా బహిష్కరణతో పాటు గా పీడి యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని, ప్రశాంతంగా, మంచిగా, బుద్ధిగా జీవించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఇటువంటి చెడు నడత కలిగిన చాలామంది పేర్లు జిల్లా బహిష్కరణ పరిశీలనలో ఉన్నాయని, మంచి ప్రవర్తనతో జీవించాలని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

# ఘనంగా ముగిసిన అమ్మాజాన్ ఖమ్మున్నీసా బేగం ఉర్సు



ఎన్టీఆర్ జిల్లా, మార్చి 26 ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామంలోని ఏ ఏ ఎం టి కే దర్గా అండ్ దర్బార్ బాబె బొగ్గాద్ షరీఫ్ లోసూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదిరీ బాబా వారి ధర్మపత్ని మొహమ్మద్ ఖమురున్నిసా బేగం ఐదవ ఉరుసు మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. మూడు రోజులపాటు జరిగిన ఉరుసు మహోత్సవం బుధవారం రాత్రి తో ముగిసింది.దేశ నలుమూలల నుండి బాబా భక్తులు, మహిళలు, పిల్లలు,పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మాజాన్ దివ్య సమాధి వద్ద గంధం, పూలు, ఇత్తర్, చాదర్ సమర్పించి పీఠాధిపతి, సజ్జదానషీన్, పీర్జాద మొహమ్మద్ ఖ్వాజామొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీబాబా ఆధ్వర్యంలో ప్రత్యేక దువా,ప్రార్థనలు చేశారు.

యావత్ ప్రపంచశాంతికి, దేశ సమైక్యత, మతసామ్రస్యం, సోదర భావం, ప్రేమతత్వం, దయ, కరుణ, క్షమాపణంతో మూర్తి భవించిన దేశంగా మన భారత దేశాన్ని మనమందరం తయారు చేయాలని, యావత్ ప్రపంచానికి, ఆధ్యాత్మిక దిక్సూచిగా మన భారతదేశం ఉండాలని బాబా పదే పదే చెబుతుండేవారని ఖ్వాజా మొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ బాబా తెలిపారు.ఎవరైతే తనకు తానుగా శాంతంగా చల్లగా కోపాన్ని అదుపులో పెట్టుకొని క ో ఎ ా ని ౖ నిగ్రహించుకోగలుగుతారో వారి వల్ల మహాకార్యాలు సిద్ధిస్తాయన్నారు.

ఉరుసు మహోత్సవానికి భారతదేశ నలుమూలల నుండి హాజరైన భక్తులందరికీ బాబా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఖాజామొహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ బాబా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు దైవాజ్ఞ మొహమ్మద్ జాఫర్ షరీఫ్, విజయనగరం ఖాదర్ బాబా దర్గా పీఠాధిపతి డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్, తాజ్ ఖాదర్ బాబు, కుమార్తె బొగ్గాది లు పాల్గొని కులమత వర్గ విచక్షణ లేకుండా బాబా దర్బార్ కు విచ్చేసిన వేలాది మంది భక్తులకు మహా దివ్య అన్న సమారాధన కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించారు.

బుధవారం రాత్రి అమ్మాజాన్ ఉరుసు ముగింపు సందర్భంగా పెద్ద ఎత్తున సందల్ చిరాఖీ (దీపారాధన) కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుండి బాబా భక్తులు, సూఫీ తత్వవేత్తలు, మహనీయులు, జర్నలిస్టులు, రచయితలు, మేధావులు, కళాకారులు పాల్గొన్నారు.

# శ్రీరాముని జన్మోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నల్గొండ, మార్చి 26జుక్కల్ మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రామాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా మొదటి రోజు శ్రీ రాముని జన్మోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి.ఈ భక్తి కార్యక్రమానికి పాల్గొన్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే వెండి ఉయ్యాలలో కొలువుదీరిన బాల రామునికి దర్శించుకోవడమే కాకుండా, వెండిఉయ్యాలను ఊపి నామకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరామాలయంలో ప్రత్యేక ప్రజలు చేసిన మాజీ ఎమ్మెల్యే షిండేకు మఠాధిపతి శ్రీ గోపాల్ గోవింద్ మహరాజ్ ఆశీర్వదించారు.ఈ భక్తి కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు సైతం పాల్గొనడం జరిగింది.

# కన్నతల్లి వృద్ధాశ్రమంలో అన్నదానం

వరంగల్, మార్చి 26 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రత్యేక రక్షణ దళం ప్రధాన సంచాలకులు స్వాతి లక్రా సూచనల ప్రకారం, అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వరంగల్ యూనిట్ ుఊఖఈ సిబ్బంది అందరూ కలసి ఎస్పీఎఫ్ వరంగల్ ఇన్స్పెక్టర్ బీమా నాయక్ ప్రోత్సాహంతో ూఎ తిరుపతి రెడ్డి యూఎ ఆదినారాయణ సిబ్బంది తో కన్నతల్లి అనాధాశ్రమం వృద్ధాశ్రమం ,వరంగల్ నందు అన్నదానం దుప్పట్లు పంచడమైనది.

ఎస్సై తిరుపతి రెడ్డి టీఎస్పీఎఫ్ పోలీస్

సిబ్బంది సహకారంతో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని.. టీజీఎస్పి పోలీస్ వరంగల్ యూనిట్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు ముందు సహాయం కావాలంటే మేము చేసినందుకు ముందుకు వస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమం చేయుటకు ప్రోత్సహించిన డీజీ స్వాతి లక్రాకి, సహాయ సహకారాలు అందించిన టీజీఎస్పీఎఫ్ పోలీస్ వరంగల్ యూనిట్ సిబ్బందికి కన్నతల్లి అనాధాశ్రమం వృద్ధాశ్రమం కన్వీనర్ రాజన్ బాబుకి సిబ్బంది కి ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో టీజీఎస్పీఎఫ్ పోలీస్ హెడ్కానిస్టేబుల్స్ ఆల్లనెస్వామి, వేణు రవీందర్ ,మధు ,రవి కానిస్టేబుల్స్ సందీప్ ,రవికిరణ్, రవేష్ ,చిరంజీవి ,రాజేందర్,అరుణ్ విజేందర్,సాయి ,భార్గవ్ పాల్గొన్నారుమొక్కజొన్న కష్టాలు

# సకాలంలో ఎరువులు అందుబాటులోకి వచ్చేలా రవాణాను క్రమబద్ధీకరించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, మార్చి 26 వ్యవసాయ సీజన్లో రాష్ట్రాలకు ఎరువులు సకాలంలో చేరుకొనేలా రవాణా, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసే దిశగా భారత ప్రభుత్వం సమగ్ర చర్యలను చేపట్టింది. ప్రతి పంట కాలానికి ముందు రాష్ట్ర ప్రభుత్వాలతో వ్యవసాయం, రైతు సంక్షేమ విభాగం సంప్రదింపులు జరుపుతుందనీ, రాష్ట్రాల వారీగా, నెలవారీగా ఎరువుల అవసరాలను అంచనా వేస్తుందనీ రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీమతి అనుప్రియా ఎస్ పటేల్ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు. ఈ అంచనాల ఆధారంగా ఎరువుల విభాగం నెలవారీ ఎరువుల సరఫరా ప్రణాళికను జారీ చేసి, లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తుంది.

రాయితీ ఎరువుల రవాణాను సమీకృత ఎరువుల నిర్వహణ వ్యవస్థ (ఐఎఫ్ఎంఎస్) ద్వారా ఆన్లైన్లో పర్యవేక్షిస్తారు. సకాలంలో ఇండెంట్‌ను పంపించేలా తయారీదారులు, దిగుమతి దారులతో సమన్వయం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. సరిపడినన్ని రైలు వ్యాగన్లను అందుబాటులో ఉంచడం, ఎరువుల రవాణాకు ప్రాధాన్యమివ్వడంపై రైల్వే మంత్రిత్వ శాఖతో క్రమం తప్పకుండా సమన్వయ సమావేశాలను నిర్వహిస్తున్నారు. డిమాండు- సప్లయి మధ్య అంతరాన్ని పూడ్చడానికి, తగినన్ని ఎరువులను అందుబాటులో ఉండేలా భరోసా ఇవ్వడానికి ముందస్తు దిగుమతులు చేపడతారు. రాష్ట్రాల్లో పంపిణీని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపడతాయి.

ప్రస్తుత రబీ 2025-26 సీజన్లో యూరియా, డీఏపీ, ఎంవోపీ, ఎన్పీకే లాంటి ఎరువులు అన్ని రాష్ట్రాల్లోనూ అందుబాటులో ఉన్నాయి. యూరియా సబ్సిడీ పథకం కింద, 45 కేజీల బస్తాకు రూ.242 చొప్పున గరిష్ఠ చిల్లర ధరకు (నీమ్ కోటింగ్ ఛార్జీలు, వర్తించే పన్నులు మినహాయించి) రైతులకు చట్టబద్ధంగా లభిస్తుంది. రవాణా ఖర్చు, మార్కెట్ ధర మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సబ్సిడీ రూపంలో తయారీదారులు, దిగుమతి దారులకు అందిస్తారు.

వీటితో పాటుగా, 01.04.2010 నుంచి వర్తించే విధంగా ఫాస్ఫేట్, పొటాష్ (పీ అండ్ కే) ఎరువులకు పోషకాధారిత రాయితీ (ఎన్‌బీఎస్) పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఎన్‌బీసీ విధానం పరిధిలో రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచేందుకు వాటిలోని పోషక విలువల ఆధారంగా సీజన్లో పీవోఎస్ వద్ద జరిగే అమ్మకాలపై తయారీదారు/దిగుమతిదారుకు సబ్సిడీ లభిసుంది. ముఖ్యమైన ఎరువులు, ముడి సరకులకు సంబంధించిన అంతర్జాతీయ ధరలను ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. ధరల్లో హెచ్చుతగ్గులు ఏమైనా ఉంటే వాటిని పీ అండ్ కే ఎరువులకు వార్షిక/ద్వైవార్షిక ప్రాతిపదికన ఎన్‌బీఎస్ ధరలను నిర్ణయించేటప్పుడు పరిగణనలోకి తీసుకుంటుంది. తద్వారా రైతులకు అందుబాటు ధరలకే పీ అండ్ కే ఎరువులు సరఫరా అయ్యేలా హామీ ఇస్తుంది. అదే విధంగా, ఈ ఎరువులు అందుబాటులో ఉండేలా చూసేందుకు మెట్రిక్ టన్నుకు రూ.3,500 చొప్పున ధర ఉండేలా ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. దీనిలో ఫ్యాక్టరీ నుంచి పొలానికి సరఫరా చేయడానికి అయిన ఖర్చు, అంతర్జాతీయ ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల ఎదురయ్యే లాభనష్టాలు, ఎంఆర్‌పీపై విధించిన జీఎస్టీ, నికర ఎంఆర్‌పీపై 4 శాతం చొప్పున ఇచ్చే రిటర్ను (ఎంఆర్‌పీ-జీఎస్టీ) భాగమై ఉన్నాయి. ఖరీఫ్ 2025, రబీ 2025-26 సీజన్లలో ఎన్‌బీఎస్ సబ్సిడీకి అదనంగా దిగుమతి చేసుకున్న, దేశీయంగా ఉత్పత్తి చేసిన డీఏపీ, దిగుమతి చేసుకున్న టీఎస్పీకి కూడా ఇది వర్తిస్తుంది.

ఎరువులతో పాటు ఇతర నిత్యావసరం కాని ఉత్పత్తులను తరలించడం లేదా అనుబంధ విధానంలో చేయడంపై మంత్రిత్వ శాఖ స్పష్టతనిచ్చింది. నిత్యావసర వస్తువుల చట్టం - 1955 ప్రకారం ఎరువులను నిత్యవసర వస్తువుగా ప్రకటించి, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం అమల్లోకి తీసుకువచ్చారు. అక్రమాలకు పాల్పడే వారిపై ఈసీ చట్టంలోని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొనే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. ఎరువుల అధిక ధరలు/ట్యాగింగ్‌కు సంబంధించి ఎరువుల విభాగానికి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారు. వీటిపై నిత్యావసర వస్తువుల చట్టం ? 1955, ఎరువుల నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం చర్యలు తీసుకుంటారు.

అదే విధంగా ఎరువులతో కలసి ఇతర ఉత్పత్తులను తరలించడాన్ని లేదా ట్యాగ్ చేయడాన్ని ఎరువుల విభాగం ప్రోత్సహించదు. ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనవద్దని ఎరువుల సంస్థలకు తగిన ఆదేశాలను జారీ చేసింది. ఇలాంటి కార్యకలాపాలను నివారించడానికి నిబంధనలకు అనుగుణంగా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

ఎరువులను సమర్థవంతంగా రవాణా చేయడం, సరసమైన ధరలకు అందరికీ అందుబాటులో ఉంచడంతో పాటు చట్టవ్యతిరేకమైన పద్ధతుల నుంచి రైతులకు భద్రత అందించేలా ప్రభుత్వం కనబరుస్తున్న చిత్తశుద్ధిని ఈ చర్యలు తెలియజేస్తాయి.

# కల్తీ కారం తయారీ కేంద్రంపై దాడులు..

## -తొడిమేలతో కారం పొడి తయారీ
## -ఫుడ్ సేఫ్టీ,పోలీసుల సంయుక్తంగా దాడి
## -వరంగల్ లో వ్యాపారుల మోసం బట్ట బయలు

వరంగల్, మార్చి 26 కారం పొడి పేరుతో అక్రమార్జనకు పాల్పడుతున్న వ్యాపారుల మోసాలను అధికారులు గుట్టురట్టు చేస్తున్నారు. సునాయాసంగా డబ్బును సంపాదించేందుకు గాను అమాయక ప్రజలను మోసం చేస్తున్న కారం పొడి తయారీదారుల అక్రమాలపై అధికార యంత్రాంగం ఫోకస్ చేస్తోంది. ప్రజల ఆరోగ్యంతో చెలాగాటమాడుతున్న వ్యాపారుల బాగోతాన్ని బట్ట బయలు చేస్తున్నారు. అక్రమార్కుల చీకటి బాగోతాన్ని అధికారులు గుర్తించి కొరడా ఝులిపిస్తున్నారు.వరంగల్ ఎనుమాముల మార్కెట్ సమీపంలోని ఓ ఇండస్ట్రీస్ పై ఆహార నియంత్రణ శాఖ అధికారులు, పోలీసులు మెరుపు దాడులు చేశారు. మిర్చి తొడిమలతో కల్తీ కారం తయారు చేస్తున్నట్లు గుర్తించారు. 70 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రతా అధికారులు కృష్ణమూర్తి, మౌనికతో కలిసి ఏనుమాముల ఇన్స్పెక్టర్ జువ్వాది సురేశ్ ఈ తనిఖీలు చేపట్టారు. నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 2,800 మందికిపైగా విద్యార్థులకు స్కాలర్‌షిప్ మద్దతు...




విజయవాడ, మార్చి 26ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద రిటైల్ ఆభరణాల సంస్థ, బాధ్యతాయుతమైన ఆభరణాల బ్రాండ్ అయిన మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి 200 కోట్ల రూపాయల విలువైన ఊఖీ కార్యక్రమాలను ప్రకటించింది, తద్వారా భారతదేశం అంతటా సామాజిక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిబద్ధతలో భాగంగా, కంపెనీ తన ఆంధ్రప్రదేశ్ స్కాలర్షిప్ ప్రోగ్రాంను విజయవాడలో నిర్వహించింది.

రాష్ట్రవ్యాప్తంగా 2,800 మంది విద్యార్థులకు మొత్తం 2.52 కోట్ల రూపాయల కేటాయింపుతో విద్యా సహాయాన్ని అందించింది. విద్యపై గ్రూప్ కొనసాగుతున్నఊఖీ దృష్టిలో భాగంగా ఈ కార్యక్రమం ఉంది. దీని కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో 33,000 మంది బాలికలకు స్కాలర్షిప్లను అందించడానికి 30 కోట్లు కేటాయించారు.

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. పద్మజ పాల్గొన్నారు. మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ తరఫున శ్రీ సిరాజ్ ఖ.ఐ., హెడ్-రిటైల్ ఆపరేషన్స్ (రెస్ట్ ఆఫ్ ఇండియా) శ్రీ షరీజ్ కె, జోనల్ హెడ్-హైదరాబాద్, శ్రీ నిఖిల్ చంద్రన్, జోనల్ హెడ్-సెంట్రల్ ఆంధ్ర ఒ రాయలసీమ, శ్రీ రాకేష్ కుమార్ కె, డిప్యూటీ హెడ్-మార్కెటింగ్ (ఏపి ఒ టిఎస్) శ్రీ అర్జున్ ఎం, షోరూమ్ హెడ్, విజయవాడ మరియు శ్రీ నదీర్, డిప్యూటీ షోరూమ్ హెడ్, గుంటూరుతో పాటు స్థానిక కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ సుదీర్ఘకాలంగా నిర్వహిస్తున్న విద్యా సహాయక కార్యక్రమంలో భాగంగా ఈ ఆంధ్రప్రదేశ్ స్కాలర్షిప్ పంపిణీ జరిగింది. జాతీయ స్థాయిలో ఈ స్కాలర్షిప్ చొరవ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 1,15,000 మందికి పైగా విద్యార్థినులకు మద్దతునందించింది. ఈ ఏడాది వివిధ రాష్ట్రాల్లో 33 వేల స్కాలర్షిప్లను పంపిణీ చేయాలని గ్రూప్ యోచిస్తోంది. సంస్థ సీఎస్ఆర్ ఫ్రేమ్‌వర్క్‌లో విద్య అనేది ప్రధానాంశంగా కొనసాగుతోంది.

మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ 2026?27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విస్తృతమైన సీఎస్ఆర్(ఊఖీ) ప్రణాళికలో భాగంగా 19 రాష్ట్రాల్లోని 3,000 కంటే ఎక్కువ ప్రాంతాల్లో 15 ప్రధాన కార్యక్రమాలను అమలు చేయనుంది. దీనివల్ల 2 లక్షల మందికి పైగా ప్రజలు ప్రయోజనం పొందుతారని అంచనా. మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమలు చేసే బాలికల జాతీయ స్కాలర్షిప్ కార్యక్రమాలు, వీధి పిల్లల కోసం మైక్రో-లెర్నింగ్ సెంటర్ల వంటి కార్యక్రమాల కోసం రూ.114 కోట్లు కేటాయించగా, విద్య అనేది ఒక ప్రధాన ప్రాధాన్యత కలిగిన రంగంగా కొనసాగుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ ఇప్పటివరకు 15,626 స్కాలర్‌షిప్‌లకు మద్దతునందించగా, దీని కోసం మొత్తం రూ. 7,96,47,000 ఖర్చు చేసింది. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యను మరింత చేరువ చేసే లక్ష్యంతో చేపట్టిన ఈ నిరంతర కృషిలో భాగంగా, ప్రస్తుత ఏడాది 2,800 మంది విద్యార్థుల కోసం రూ. 2.52 కోట్లను కేటాయించింది.

ఈ కార్యక్రమంపై మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి.అహమ్మద్ స్పందిస్తూ.. "విద్య అనేది వ్యక్తుల, సమాజాల దీర్ఘకాలిక భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిని కలిగి ఉంటుంది, అందుకే మా సామాజిక బాధ్యతలలో స్కాలర్‌షిప్ మద్దతు అత్యంత స్థిరమైన నిబద్ధతగా కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభ ఉండి కూడా చదువు కొనసాగించడానికి ఆర్థిక సహాయం అవసరమైన విద్యార్థులకు అండగా నిలవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం" అని పేర్కొన్నారు.

మలబార్ గ్రూప్ సీఎస్ఆర్ కార్యకలాపాలు కేవలం స్కాలర్‌షిప్‌లకే పరిమితం కాకుండా ఆకలి నిర్మూలన, ఆరోగ్య సంరక్షణ, గృహ నిర్మాణం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలకు కూడా విస్తరించాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను, 19 రాష్ట్రాల్లోని 3,000 కంటే ఎక్కువ ప్రాంతాల్లో సామాజిక సేవా ప్రాజెక్టుల కోసం ఈ గ్రూప్ రూ.200 కోట్లను కేటాయించింది. ఈ కార్యక్రమాల ద్వారా 2 లక్షల మందికి పైగా ప్రజలు ప్రయోజనం పొందుతారని అంచనా. సంస్థ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు ఈ సేవా కార్యక్రమాలు 1.8 మిలియన్ల కంటే ఎక్కువ మంది జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపాయి.

# అగ్ని ప్రమాదాల నివారణ పట్ల అవగాహన

వరంగల్, మార్చి 26యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాల పట్ల అప్రమత్తత, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రదర్శన పూర్వక అవగాహన కల్పించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ స్వప్న రాథోడ్ తో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక శాఖకు చెందిన ఉద్యోగులు కె శ్రీనివాస్, వి నరేష్, ఏ మల్లేశం, ఎన్ కరుణాకర్ పాల్గొన్నారు.

# బస్సులో గ్యాస్ సిలిండర్ లభ్యం.. అనుమానాలు

అమరావతి, మార్చి 26: ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన బస్సులో గ్యాస్ సిలిండర్ బయట పడటం కలకలం రేపుతోంది.

మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద హరికృష్ణ ట్రావెల్స్ బస్సు టిప్పర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో బస్సు పూర్తిగా మంటల్లో కాలి బూడిదైంది.

ప్రమాదం అనంతరం పోలీసులు బస్సును తనిఖీ చేయగా ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ లభ్యమైంది. అయితే ఈ సిలిండర్ పేలిందా లేదా అన్నది ఇంకా స్పష్టత రాలేదని పోలీసులు తెలిపారు.

సిలిండర్ ఆకారం పరిశీలిస్తే మంటల్లో కాలిపోయి నల్లగా మారినట్లే ఉందని, పేలిన ఆనవాళ్లు కనిపించడం లేదని వెల్లడించారు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తును మరింత లోతుగా కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి గల అసలు కారణాలపై విచారణ కొనసాగుతోంది.

# కార్మికుల సమస్యలపై టీజీ జెన్కో డైరెక్టర్‌కు వినతి

పాల్వంచ, మార్చి 26 : తెలంగాణ జెన్‌కోలో అలాగే కేటిపీఎస్ లోని కార్మికుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్వికెఎస్) జెన్‌కో కార్యదర్శి ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ విద్యుత్ సౌదాలో గురువారం టీజీ జెన్‌కో డైరెక్టర్ (హెచ్ ఆర్ అండ్ ఐఆర్) ఎస్ వి.కుమార్ రాజాని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల జూనియర్ అసిస్టెంట్ స్క్రీనింగ్ టెస్ట్ రాసిన వారిలో క్వాలిఫై అయిన వారందరికీ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఇచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా ఓ అండ్ ఎం స్టాఫ్ కు ప్రమోషన్స్ ఇచ్చే విధంగా ఆల్ చీఫ్ ఇంజనీర్స్ కి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అనంతరం టీజీ జెన్‌కో డైరెక్టర్ (సివిల్) ఏ.అజయ్ ని కలిసి కేటీపీఎస్ 7వ దశలో క్వార్టర్స్ హ్యాండ్ ఓవర్ చేసిన వారికి హెచ్ఆర్ఏ విడుదల చేయుటకు సీఈ కే టి పి ఎస్ 7వ దశకి తగు ఆదేశాలు జారీ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఆర్ వి కె ఎస్ విద్యుత్ సౌదా రీజినల్ కార్యదర్శి నవీన్ వర్మ, యాదాద్రి పవర్ ప్లాంట్ రీజనల్ కార్యదర్శి నాదెళ్ల రవికుమార్, బి టి పి ఎస్ నాయకుడు చెన్నారెడ్డి పాల్గొన్నారు

# ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి ..ప్రత్యేక వైద్య శిబిరాల తనిఖీ.



సంగారెడ్డి, మార్చి 26 (నేటి నిజం ప్రతినిధి) ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు.

ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు.

ఆసుపత్రిలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని, ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపర్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు.

అనంతరం ఓపీ విభాగాలు, సర్జికల్, స్త్రీ, పురుషుల మెడికల్ ఓపీలు, ఫార్మసీ డిస్పెన్సింగ్ యూనిట్, ఫార్మసీ స్టోర్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, క్రిటికల్ కేర్ విభాగం తదితరాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

తదుపరి స్థానిక రైతు బజార్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వందరోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత,కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు కలెక్టర్ కు వివరించారు.

అనంతరం మార్క్స్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలి

## -ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ మార్చి 26 నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను నాగర్ కర్నూలు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ప్రస్తావించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం విద్యా, వైద్య, వ్యాపార, వ్యవసాయ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని ,దీనితో పాటు ట్రాఫిక్ సమస్యలు, ఫ్లోటింగ్ పాపులేషన్ కూడా గణనీయంగా పెరిగాయని అసెంబ్లీ దృష్టికి తెచ్చారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి ని కలిసి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పోలీస్ స్టేషన్ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు ముఖ్యమంత్రి జారీ చేయడం జరిగిందని తెలిపారు.

దాని అతి త్వరలో ఇంప్లిమెంటేషన్ చేసి పనులు



మొదలు పెట్టాలి అని కోరారు అలాగే, ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నీటిపారుదల శాఖ అధికారులు మరియు మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో నీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సంబంధిత మంత్రిని కోరారు.

# చట్టవిరుద్ధంగా మత్స్యకారుల చేపల వేట

న్యూఢిల్లీ, మార్చి 26 సముద్రంలో పన్నెండు నాటికల్ మైళ్ల వరకు ఉండే ప్రాదేశిక జలాల్లో చేపలు పట్టే అంశం రాష్ట్ర జాబితాలోని 21వ ఎంట్రీ పరిధిలోకి వస్తుందనీ, దీనికి సంబంధించిన కార్యకలాపాలను క్రమబద్ధీకరించే బాధ్యత కోస్తాతీర రాష్ట్ర ప్రభుత్వాలదీ, కేంద్ర పాలిత ప్రాంతాల (యూటీస్)దీ. 12 నాటికల్ మైళ్ల ఆవలి భారతదేశ ప్రత్యేక ఆర్థిక మండలం లో చేపలు పట్టే అంశం కేంద్ర జాబితాలో 57వ ఎంట్రీలో భాగం కావడం వల్ల తత్సంబంధిత కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తుంది. దీనికి అనుగుణంగానే కోస్తా తీర రాష్ట్రాలు, యూటీలు ప్రాదేశిక జలాల్లో చేపలు పట్టడాన్ని క్రమబద్ధీకరించడానికి తమ తమ మరీన్ ఫిషింగ్ రెగ్యులేషన్ యాక్టుల (ఎమ్ఎఫ్ఆర్ఏస్)ను అమలు చేస్తుంటాయి. చేపలు పట్టేందుకు యంత్రాల సహాయం లేకుండానూ (నాన్-మోటరైజ్డ్), యంత్రాధారితంగానూ (మోటరైజ్డ్) పని చేసే పడవలను ఉపయోగిస్తున్న సాంప్రదాయిక మత్స్యకారులకు ప్రత్యేకంగా కొన్ని మండలాలను (జోన్స్) కూడా అనేక రాష్ట్రాలు, యూటీలు నిర్ధారించాయి. ఆ జోన్లలో యంత్రాధారిత ఓడలు ప్రవేశించకుండా నిషేధం విధించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ప్రాదేశిక జలాల్లోనూ, పులికాట్ సరస్సు ప్రాంతంలోనూ తమిళనాడు, పుదుచ్చేరిల నుంచి వస్తున్న పడవలు చట్టవిరుద్ధంగా చేపల వేటకు దిగుతున్న ఘటనలు అప్పుడప్పుడూ చోటుచేసు కుంటున్నాయని తెలిపింది. ఇలాంటి అంతర్ రాష్ట్ర చేపల వేట సంబంధిత అంశాలను పరిష్కరించడానికీ, అంతర్ రాష్ట్ర మండలి సలహా మేరకు, కేంద్ర ప్రభుత్వ మత్స్య విభాగం 2023 మార్చి నెల 29 నాటి ఉత్తర్వు ద్వారా.. మూడు ప్రాంతీయ మత్స్య నిర్వహణ మండళ్లను (ఆర్ఎంఎంసీస్) ఏర్పాటు చేసింది. వీటిలో పశ్చిమ, తూర్పు, దక్షిణ ఆర్ఎఫ్ఎంసీలు ఉన్నాయి. ఈ ఆర్ఎఫ్ఎంసీలు రాష్ట్రాలు, యూటీలకు అంతర్ రాష్ట్రీయ మత్స్య పాలన సంబంధిత వివాదాలను సహకారపూర్వకంగా పరిష్కరించడంతో పాటు సముద్ర వనరుల సమాన ప్రాప్తిని నిర్ధారించడానికి ఒక వేదిక లాగా పని చేస్తున్నాయి. భారత తీరరక్షక దళానికి ఈ మూడు ఆర్ఎఫ్ఎంసీలలోనూ ప్రాతినిధ్యం కల్పించారు. రాష్ట్రాలు, యూటీలు ప్రస్తావించే అంశాలను సంబంధిత ఆర్ఎఫ్ఎంసీ చర్చాంశాల జాబితాలో చేరుస్తారు.

ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా ఆపడానికీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపల వేట కార్యకలాపాలు శాంతియుతంగా, నిరంతరాయంగా కొనసాగడానికీ పొరుగు కోస్తాతీర రాష్ట్రాలూ, యూటీలతో కలిసి ప్రస్తుత సంస్థాగత యంత్రాంగాలతో సమన్వయపూరిత కార్యాచరణను చేపడుతున్నట్లు తమిళనాడు ప్రభుత్వం తెలియజేసింది. మత్స్యకారుల భద్రతనీ, జీవనో పాధినీ దృష్టిలో పెట్టుకొని సంస్థాగత యంత్రాంగాల్ని పటిష్ఠపరచడానికి క్రియాత్మక చర్యలను తీసుకుంటున్నట్లు కూడా తమిళనాడు పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ 2023 ఆగస్టు 19 నాటి ఆర్ఎఫ్ఎంసీ సమావేశంలో ప్రస్తావించిన ఆందోళనలను లెక్కలోకి తీసుకొని తమిళనాడు ప్రభుత్వం 2024 జనవరి 31న ఒక ఉత్తర్వును జారీ చేసింది. అందులో జిల్లా స్థాయి సంఘాన్ని నియమించినట్లు తెలిపింది. ఈ సంఘంలో తమిళనాడు లోని తిరువల్లూర్, చెన్నై, చెంగల్పట్టులతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల కలెక్టర్లకూ, అధికారులకూ స్థానం కల్పించారు. మత్స్యకారులకు అవగాహన కలిగించడంతో పాటు రెండు రాష్ట్రాల మధ్య చేపల వేటకు సంబంధించిన వివాదాలను పరిష్కరించే బాధ్యతను ఈ సంఘానికి అప్పజెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సాక్ష్యాల (వీటిలో ఫోటోలు, వీడియోలు కూడా ఉన్నాయి) ఆధారంగా.. 'నియమాలను ఉల్లంఘించి చేపల వేటకు దిగిన పడవల'పై తమిళనాడు మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ యాక్ట్-1983లో పేర్కొన్న ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తమిళనాడు ప్రభుత్వం తెలిపింది.

ఇదే విధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పుదుచ్చేరి నుంచి వచ్చే పడవలు అక్రమ చేపల వేటకు పాల్పడ్డ ఘటనలపై తగిన చర్యలను చేపట్టాల్సిందిగా కూడా పుదుచ్చేరి పాలన యంత్రాంగానికి నివేదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ తన ప్రాదేశిక జలాల్లో చట్టవిరుద్ధంగా, సమాచారమివ్వకుండానే, నియంత్రణకు లోబడని విధంగా (ఐయూయూ) చేపల వేటకు దిగుతున్న సమస్యని ప్రభావవంతంగా పరిష్కరించడానికి మరింత కఠిన నిబంధనలను చేర్చే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ సముద్ర మత్స్య పాలన క్రమబద్ధీకరణ చట్టం-1994లో సవరణలు చేసేందుకూ నడుం కట్టింది.

ఈ సమాచారాన్ని లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ తెలియజేశారు.

# 'క్యాన్సర్‌ను ముందే గుర్తిస్తే నివారణ సులభం'



నల్గొండ, మార్చి 26 క్యాన్సర్ ను తొలిదశలో గుర్తిస్తే నివారణ సులభమని అలా గుర్తించేందుకు వీలుగా కీ.శే.కొంగరి భవాని, ఎంఎన్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత కొల్లు మధుసూదన్ రావు, కొంగర భవాని ట్రస్టు చైర్మన్ కొంగర రామచంద్రరావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ఎంఎస్ ఆర్ కిడ్జ్ పాఠశాలలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో క్యాన్సర్ అనేది ప్రతి ఒక్కరిలో ప్రమాదకరంగా మారిందని దీన్ని త్వరగా గుర్తించక పోవడం, చివరి దశల్లో గుర్తించడంతో రోగ నిరోధక శక్తి తగ్గి చికిత్స చేసినా ప్రయోజనం లేకుండా ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు.

తొలి దశలో క్యాన్సర్ ను గుర్తించగలిగితే చికిత్స సులభమై ప్రాణాపాయం నుంచి భయటపడవచ్చన్నారు. అలాంటి క్యాన్సర్ ను ముందుగా గుర్తించేందుకు ఎంఎన్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి హెచ్ ఓడి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ కు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అనుమానాస్పదమైన గడ్డలు, మానని పుండు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ లక్షణాలు త్వరగా కనిపించవని ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకుంటే ముందుగా క్యాన్సర్ ను గుర్తిస్తే తక్కువ ఖర్చుతో చికిత్స పొంది ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చన్నారు.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 200 మందితో పాటు మరో 100 మందికి మొత్తం 300 మంది వరకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్ఆర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాసరావు, చేతన ఫౌండేషన్ చైర్మన్ సీతారామయ్య, డాక్టర్లు రవిశంకర్, శైలజ, మాన్విత, రేడియాలజిస్ట్ ప్రభాకర్ నర్సింగ్, టెక్నీషియన్ సిబ్బందితో పాటు సూర్యాపేట చందన నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# 'జనాభా లెక్కలు-2027' సేకరణలో జాగ్రత్త చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 26 జనాభా లెక్కలు-2027 నమోదు కార్యక్రమాన్ని డిజిటల్ మాధ్యమం ద్వారా నిర్వహించాలని సంకల్పించి అందుకు అనుగుణంగా రంగాన్ని సిద్ధం చేస్తున్నారు. జనాభా లెక్కల సమాచారాన్ని సేకరించే వారు (ఎన్యూమరేటర్లు) మొబైల్ యాప్‌ని ఉపయోగించి, సమాచారాన్ని సేకరించనున్నారు. దీంతో పాటు, పౌరులే స్వయంగా ఈ జనాభా లెక్కల సేకరణకు తమ వంతుగా సహకరించే ఏర్పాటునూ చేశారు. ఇందుకోసం మొదటి సారి ఒక వెబ్ పోర్టల్ సాయాన్ని తీసుకుంటారు. జన గణన (సెన్సస్)-2027కు సంబంధించిన వివిధ కార్యకలాపాల నిర్వహణకీ, పర్యవేక్షణకీ ఈ వెబ్ పోర్టల్‌ను రూపొందించారు. సెన్సస్-2027 తొలి దశలో ఉపయోగించే ప్రశ్నల్ని వెల్లడించారు. రెండో దశను నిర్వహించే ముందుగా దానికి సంబంధించిన ప్రశ్నలను నోటిఫై చేస్తారు. గృహ స్థితికి సంబంధించిన సమాచారం, కుటుంబ వివరాలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, కుటుంబానికి ఉన్న ఆస్తుల సమాచారాన్ని జనాభా లెక్కల మొదటి దశలో సేకరించనున్నారు. వ్యక్తుల వయస్సు, ఆదాయం వగైరా సమాచారం, సామాజిక-ఆర్థిక, విద్యా, ప్రవాసం వగైరా వివరాల్ని రెండో దశలో సేకరిస్తారు.

జన సంఖ్య ఎంత ఉందీ తెలుసుకొనే కార్యక్రమాన్ని సెన్సస్ చట్టం-1948, సెన్సస్ నియమావళి-1990తో పాటు వాటిలో చేసిన సవరణలకు సంబంధించిన నిబంధనలను అనుసరించి చేపడుతారు. జన గణన ప్రక్రియలో సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారు. వివిధ పరిపాలక స్థాయుల్లో సేకరించిన మొత్తం డేటాను మాత్రమే ప్రచురిస్తారు.

వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలూ, కేంద్ర పాలిత ప్రాంతాల పాలన యంత్రాంగాలూ సెన్సస్ చట్టం-1948, సెన్సస్ నియమావళి-1990ల నిబంధనల ప్రకారం నియమించే, రంగంలోకి దింపే జనగణన అధికారులు సమాచారాన్ని సేకరించడం, సరిచూడటం, పర్యవేక్షణ, ఈ కార్యక్రమ పురోగతిపై సమీక్ష నిర్వహించడం వంటి వేర్వేరు క్షేత్రస్థాయి కార్యకలాపాలను నిర్వర్తిస్తారు. ఈ కారణంగా ఎలాంటి ఇబ్బందికీ తావివ్వకుండా జనాభా సంఖ్యను లెక్కించడంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఓ ముఖ్య పాత్రను పోషిస్తాయి.

ఈ సమాచారాన్ని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ నిత్యానంద్ రాయ్ లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో తెలియజేశారు.

# హైదరాబాద్ వేదికగా న్యాకో సురక్ష సంకల్ప్ కార్యశాల

హైదరాబాద్, మార్చి 26జాతీయ హెచ్ఐవీ నియంత్రణ చర్యలలో భాగంగా జిల్లా స్థాయి కార్యాచరణను వేగవంతం చేసేందుకు భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ(న్యాకో) రాష్ట్రాలతో మరింత అనుసంధానమై పని చేస్తోంది. ఇందులో భాగంగా 'సురక్ష సంకల్ప్ కార్యశాల' పేరుతో మార్చి 25న హైదరాబాద్‌లో వర్క్‌షాప్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి న్యాకో అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా అధ్యక్షత వహిస్తారు. "మిషన్ ఎయిడ్స్ సురక్ష" అనే విస్తృత కార్యక్రమంలో భాగంగా ఈ కార్యశాల జరుగుతోంది. సురక్ష సంకల్ప్ కార్యశాలల ద్వారా హెచ్ఐవీ ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో కార్యక్రమ అమలును బలోపేతానికి న్యాకో రాష్ట్రాలతో కలిసి పనిచేస్తోంది.

రాష్ట్ర, జిల్లా స్థాయిలో కార్యక్రమ నిర్వాహకులను, ప్రధాన భాగస్వాములను ఈ కార్యశాల ఏకతాటిపైకి చేర్చుతుంది. ఇందులో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్లు, అదనపు జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్యారోగ్య అధికారులు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారులు పాల్గొంటారు.

తెలంగాణలో హెచ్ఐవీ ప్రాబల్యం 0.41 శాతంగా ఉండటం, హెచ్ఐవి/ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారి సంఖ్య 1,56,961 ఉన్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టితో కూడిన ఈ విధానం కింద ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా గుర్తించారు. కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేసేందుకు హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం, కరీంనగర్, నల్గొండ, సిద్దిపేట, మెదక్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, సూర్యాపేట, పెద్దపల్లి, జనగాం, వికారాబాద్, కామారెడ్డి, హనుమకొండ, సంగారెడ్డి, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి సహా 19 ప్రాధాన్యత జిల్లాలను గుర్తించారు. ఈ జిల్లాల ప్రతినిధులు కార్యశాలలో పాల్గొని తమ జిల్లాల పురోగతిని వివరిస్తారు. కార్యక్రమ అమలులో సవాళ్లపై చర్చిస్తారు. సేవలను మరింత మెరుగ్గా అందజేసేందుకు లక్షిత వ్యూహాలను రూపొందిస్తారు.

హెచ్ఐవీ నివారణతో పాటు, నిర్ధారణకు పరీక్షా సేవలను మరింత మెరుగ్గా అందుబాటులోకి తేవడం, చికిత్సతో అనుసంధానం, చికిత్స కొనసాగేలా చూడటం, హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి మెరుగైన ఆరోగ్య ఫలితాలను అందించడంపై ప్రధాన దృష్టితో ఈ కార్యశాలలో చర్చలు జరుగుతాయి.జాతీయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయ చర్యలను చేపట్టడం ద్వారా ఈ కార్యశాలలు కార్యక్రమ అమలులో డేటా-ఆధారిత, వికేంద్రీకృత విధానాన్ని బలోపేతం చేస్తున్నాయి. ఈ కార్యక్రమం జాతీయ హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ లక్ష్యాల దిశగా పురోగతిని గణనీయంగా వేగవంతం చేస్తుందని, ప్రజారోగ్యానికి ముప్పుగా ఉన్న ఎయిడ్స్‌ను అంతం చేయాలనే భారతదేశ నిబద్ధతకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

# ఉద్యమకారుల గుర్తింపునకు చట్ట బద్ధత కమిటీని ఏర్పాటు చేయాలి




హన్మకొండ, మార్చి 26: తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం వెంటనే రాజకీయాల కతీతంగా అసెంబ్లీ సమావేశాల్లో చట్టబద్ధత కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోదుమల కుమారస్వామి డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర వార్తలు

కాంగ్రెస్ ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో ఉద్యమకారులను గుర్తిస్తామని ప్రకటించిందని తెలిపా రు. ఈ డిమాండ్ సాధన కోసం ఈనెల 29న హనుమకొండలోని ఏకాశిలపార్క్ వద్ద తలపెట్టిన మహాదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ సామాజిక ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించేందుకు కాలయాపన చేయడం ఉద్యమకారులలో నిరాశ ఏర్పడుతుందని పేర్కొన్నారు.

సమావేశంలో సీనియర్ ఉద్యమకారులు సోమా రామూర్తి, మంద వీరస్వామి, నాయకులు అంకుశవాలి, ఎండి.యాసిన్, నవరత్న ఆనంద్, గడ్డం శరత్, దారా నూరి, గౌన్, బాబు, స్వర్ణలత, నయీమొద్దీన్, దస్తగిరి, కాజిపేట ఉద్యమకారులు కృష్ణమూర్తి, జక్కుల స్వామి, యాదవ్, గోపనబోయిన రాజు, వరంగల్ ఉద్యమకారులు మోహనచారీ, భిక్షపతి, ఆర్టీసీ ఉద్యమకారులు దొమ్మటి రవీందర్, మహిళా నాయకురాలు దేవి, ఆటో యూనియన్ నాయకులు ప్రకాష్ పాల్గొన్నారు.

# పీఐబీ, సీబీసీ హైదరాబాద్ ఏడీజీతో సమావేశమైన పీఐబీ భువనేశ్వర్ నేతృత్వంలోని మీడియా ప్రతినిధి బృందం



హైదరాబాద్, మార్చి 26హైదరాబాద్ అధికారిక మీడియా పర్యటనలో భాగంగా భువనేశ్వర్‌లోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) నేతృత్వంలోని మీడియా ప్రతినిధి బృందం.. హైదరాబాద్‌లోని పీఐబీ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) శ్రీమతి శ్రుతి పాటిల్‌తో సమావేశమయ్యారు.

ఈ సమావేశం సందర్భంగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో భాగస్వామ్య వ్యూహాలకు ఉన్న ప్రాముఖ్యతను శ్రీమతి శ్రుతి పాటిల్ చెప్పారు.

2026 మార్చి 24 నుంచి మార్చి 27 వరకు జరగనున్న ఈ నాలుగు రోజుల మీడియా పర్యటనలో భువనేశ్వర్ నుంచి వచ్చిన 11 మంది సభ్యుల బృందం పాల్గొంటుంది. కేంద్ర ప్రభుత్వ కీలక కార్యక్రమాల గురించి పాత్రికేయులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో పాటు హైదరాబాద్‌లోని సాంస్కృతిక వైభవం, వారసత్వం, మౌలిక సదుపాయాల వృద్ధిని తెలియజేసే ఉద్దేశంతో ఈ పర్యటన చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్‌లోని ఎన్ఐఈపీడీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిసేబిలిటీస్), విద్యానగర్‌లోని ఎన్ఎస్‌టీఐ (నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్) వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల సందర్శనలు కూడా ఉన్నాయి. ఇవి సామర్థ్య పెంపు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సాధికారత కార్యక్రమాలపై లోతైన అవగాహనను కల్పిస్తాయి.

# ఇమిగ్రేషన్, వీసా, ఫారినర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్ (ఐవీఎఫ్ఆర్‌టీ) పథకానికి క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 26 ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఇమ్మిగ్రేషన్, వీసా, ఫారినర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్ (ఐవీఎఫ్ఆర్‌టీ) పథకాన్ని 2026 మార్చి 31 తర్వాత కూడా కొనసాగించేందుకు ఆమోదించారు. 2026 ఏప్రిల్ 1 నుంచి 2031 మార్చి 31 వరకు అయిదేళ్ల కాలానికి రూ.1800 కోట్ల బడ్జెట్ అంచనాతో దీనికి ఆమోద ముద్ర వేశారు.

భారత దేశానికి విదేశీయుల వలస, వీసా జారీ, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన కార్యకలాపాలను ఐవీఎఫ్ఆర్‌టీ వేదిక అనుసంధానించి, మెరుగ్గా నిర్వహిస్తుంది. సురక్షితమైన, ఏకీకృతమైన సేవలను అందించే వ్యవస్థ ద్వారా ఇమిగ్రేషన్, వీసా సేవలను ఆధునీకీకరించడం, మెరుగుపరచడమే ఐవీఎఫ్ఆర్‌టీ ప్రధాన లక్ష్యం. జాతీయ భద్రతను బలోపేతం చేస్తూనే, చట్టబద్ధమైన ప్రయాణీకులకు సౌలభ్యాన్ని అందించడమే ధ్యేయంగా నిర్దేశించుకుంది. 13.05.2010న రూ.1011 కోట్ల బడ్జెట్ అంచనాతో 2014 సెప్టెంబరు వరకు కొనసాగేలా ఈ ప్రాజెక్టుకు ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. 2015లో ఈ ప్రాజెక్టు బడ్జెట్‌ను రూ.638.90 కోట్లకు సవరిస్తూ.. 2017 మార్చి 31 వరకు పొడిగించారు. ఆ తర్వాత ఎలాంటి అదనపు ఆర్థిక భారం లేకుండా 2021 మార్చి 31 వరకు మరోసారి పొడిగించారు. సవరించిన బడ్జెట్ రూ.638.90 కోట్లలో రూ.613.28 కోట్లు ఖర్చు చేశారు. రూ.1365 కోట్ల బడ్జెట్ అంచనాతో అయిదేళ్ల కాల పరిమితితో 01.04.2021 నుంచి 31.03.2026 వరకు కొనసాగించేందుకు 19.01.2022న క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.

ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం ద్వారా ఐవీఎఫ్ఆర్‌టీ పథకం విస్తృతిని, సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. అంతే కాకుండా, భద్రతా వ్యవస్థ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అత్యాధునిక సాంకేతిక పరిష్కారాలతో వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. మారుతున్న అంతర్జాతీయ ప్రయాణ డిమాండ్లను నెరవేర్చడానికి, కొత్తగా తలెత్తుతున్న జాతీయ భద్రతా సవాళ్లను పరిష్కరించడానికి ఐవీఎఫ్ఆర్‌టీ ప్రాజెక్టు ఆధునికీకరణ అవసరం. ఇటీవలే ఇమిగ్రేషన్, ఫారినర్స్ చట్టం - 2025, దాని అనుబంధ నియమాలు, ఉత్తర్వులు అమల్లోకి వచ్చిన అనంతరం ఐవీఎఫ్ఆర్‌టీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన, ఆధునికీకరించాల్సిన అవసరం ఏర్పడింది. తద్వారా అక్రమ వలసలతో సహా, వలసల నియంత్రణ, విదేశీయుల నిర్వహణలో ప్రస్తుత అవసరాలను, భవిష్యత్తు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. సాంకేతిక మెరుగుదలకు మాత్రమే ఈ ప్రాజెక్టు కొనసాగింపు పరిమితం కాలేదు. ఇది ప్రపంచ స్థాయి ఇమిగ్రేషన్, వీసా జారీ వ్యవస్థ ద్వారా అంతర్జాతీయ ప్రయాణాన్ని ప్రోత్సహించాలనే భారత ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా చేపట్టిన వ్యూహాత్మక మార్పు. ఈ ప్రాజెక్టు తదుపరి దశలో మూడు విస్తృత అంశాలపై దృష్టి సారిస్తుంది. (ఎ) అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలు, (బి) ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధి (సి) సాంకేతిక పరిజ్ఞానం, సేవల మెరుగుదల.

ఆటంకాలు లేని, సురక్షితమైన ప్రయాణానికి మొబైల్ ఆధారిత సేవలు, సెల్ఫ్ సర్వీసు కియోస్కులతో సహా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం ద్వారా ఇమిగ్రేషన్, వీసా వ్యవస్థను ఈ పథకం ఆధునికీకరిస్తుంది. ఇది దేశవ్యాప్తంగా పటిష్టమైన, విస్తరించదగిన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఇమిగ్రేషన్ పోస్టులు, ఎఫ్ఆర్ఆంవోలు, డేటా సెంటర్లలో ప్రాథమిక మౌలిక వసతులను మెరుగుపరచి, విస్తరిస్తుంది. సామర్థ్యాన్ని, వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి ఏకీకృత డిజిటల్ వేదికలను ప్రారంభించడం, ప్రధాన అప్లికేషన్ నిర్మాణాన్ని పునరుద్ధరించడం, నెట్‌వర్క్, విస్తరణ విధానాలను బలోపేతం చేయడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని, సేవల పంపిణీని మెరుగుపరుస్తుంది. ఫలితంగా జాతీయ భద్రతను బలోపేతం చేస్తూనే చట్టబద్ధమైన ప్రయాణికులకు సౌలభ్యాన్ని అందిస్తుంది. ఈ పథకం సేవలను కొనసాగించడంతో పాటు భవిష్యత్తులో విదేశ పర్యాటకులను ఆకర్షించేలా సాంకేతిక ఆవిష్కరణలను ప్రవేశపెట్టడానికి తోడ్పడుతుంది. అలాగే, పర్యాటకం, వైద్యం, వ్యాపార రంగాలకు ఊతమిస్తుంది. అంతర్జాతీయంగా రాకపోకలను, వ్యాపారాన్ని, వాణిజ్యాన్ని, పర్యాటకాన్ని పెంపొందించడానికి అవసరమైన అనేక సానుకూల అంశాలను ఐవీఎఫ్ఆర్‌టీ కలిగి ఉంది. ఇది ఆర్థిక వృద్ధికి, ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం చేస్తుంది.దేశవ్యాప్తంగా 117 ఇమిగ్రేషన్ పోస్టులు (జేపీలు), 15 మంది విదేశీ ప్రాంతీయ రిజిస్ట్రేషన్ అధికారులు (ఎఫ్ఆర్ఆర్ఓలు), 854 ఫారినర్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఎఫ్ఆర్‌వోలు)/ పోలీసు సూపరింటెండెంట్లు (ఎస్పీలు)/డిప్యూటీ పోలీసు కమిషనర్లు దీని పరిధిలోకి వస్తారు.ఇమిగ్రేషన్, వీసా కార్యకలాపాల్లో సేవల పంపిణీని, కార్యనిర్వాహక సామర్థ్యాన్ని ఐవీఎఫ్ఆర్‌టీ వ్యవస్థ గణనీయమైన మెరుగుపరిచింది. ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ షెడ్యూలింగ్, చెల్లింపుల ద్వారా 100 శాతం కాంటాక్ట్‌లెస్, ఫేస్‌లెస్ వీసా ప్రక్రియలను ఈ వ్యవస్థ సుసాధ్యం చేసింది. ఫలితంగా గత అయిదేళ్లలో ఈ-వీసాల అప్లికేషన్లలో 91.24 శాతం 72 గంటలలోపే ఆమోదం పొందాయి. బయోమెట్రిక్స్‌తో సహా ఇమిగ్రేషన్ పోస్టుల వద్ద సగటు ప్రయాణీకుల క్లియరెన్స్ సమయం 5-6 నిమిషాల నుంచి 2.5-3 నిమిషాలకు తగ్గింది.ఫాస్ట్ ట్రాక్ ఇమిగ్రేషన్-ట్రస్టెడ్ ట్రావెలర్ ప్రోగ్రాం (ఎఫ్‌టీఐ-టీటీపీ) ద్వారా 13 ప్రధాన విమానాశ్రయాల్లో ఆటోమేటెడ్ ఈ-గేట్లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ఇమిగ్రేషన్ క్లియరెన్స్ సమయం 2.5-3 నిమిషాల నుంచి 30 సెకన్లకు తగ్గింది. ప్రస్తుతం ఈ రిజిస్ట్రేషన్ భారతీయ పౌరులకు, ఓసీఐ కార్డుదారులకు ఉచితంగా అందుబాటులో ఉంది.

# మహిళా రక్షణ, శిశు సంక్షేమమే ప్రధాన లక్ష్యం

మెదక్, మార్చి 26మహిళల భద్రత , సంక్షేమం, చిన్నారుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి తెలిపారు . గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగుతున్న వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలకు వేధింపులు లేని వాతావరణం కల్పించేందుకు 'పోష్' చట్టం రక్షణ కవచంలా నిలుస్తుందన్నారు. ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు చేయడం తప్పనిసరని, బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.

అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, టీకాలు, ప్రీస్కూల్ విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో నిర్వహించిన సమావేశంలో గ్రామ స్థాయిలో మహిళా భద్రత, సంక్షేమ పథకాల అమలుపై దిశానిర్దేశం చేశారు.

# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో

భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు.

రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి.

విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 - 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు.

రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు.

1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హోహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు.

ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది.

రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత



మార్చి 27....విల్హెల్మ్ కన్రాడ్ రాంట్జెన్ జయంతి

మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం - శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది.

ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చుని స్పష్టంగా తేలింది.

దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది.

రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు.

ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది.

1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు.

పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు.

**రమ్ ఫోర్డ్ మెడల్ (1896),**
**మాటెక్కీ మెడల్ (1896),**
**ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897),**
**భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901)**
పొందాడు.

నవంబరు 2004 లో పరమాణు సంఖ్య 111 గా గల మూలకానికి ఆయన పై గౌరవార్థం రాంట్జెనీయం అని IUPAC సంస్థ నామకరణం చేసింది.

IUPAC కూడా ఈ పేరును నవంబరు 2011 లో దత్తత తీసుకుంది.



-రామ కిష్టయ్య
సంగన భట్ల,
9440595494

# రైళ్ల సంధానాన్నీ, సామర్థ్యాన్నీ పటిష్ఠపరచడానికి గుజరాత్ లో కోశాంబ రైల్ ఓవర్ ఫ్లయ్ ఓవరుకూ, బీహార్లో భాగల్పూర్ బైపాస్‌కూ భారతీయ రైల్వే ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, మార్చి 26 పశ్చిమ రైల్వేలోనూ, తూర్పు రైల్వేలోనూ రెండు ముఖ్య రైల్వే మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు రైల్వేల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు అనుసంధానాన్ని పెంచడం, రద్దీని తగ్గించడంతో పాటు నిర్వహణ సామర్థ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. ఈ ప్రాజెక్టుల్లో.. గుజరాత్ లోని కోశాంబ-ఉమ్రపాద గేజ్ మార్పిడి సెక్షనుకు అనుసంధాన సదుపాయాన్ని సమకూర్చడానికి ఉద్దేశించిన కోశాంబ రైల్ ఓవర్ రైల్ (ఆర్ఓఆర్) ఫ్లయ్ఓవర్ నిర్మాణంతో పాటు, బీహార్లోని భాగల్పూరులో ఒక కొత్త రైలు ఉపమార్గాన్ని అభివృద్ధిపరచడం భాగంగా ఉన్నాయి.

పశ్చిమ రైల్వేలోని కోశాంబ-ఉమ్రపాద జీసీ సెక్షన్లో రైల్-ఓవర్-రైల్ (9.20 కి.మీ.)కి అనుమతి

కోశాంబ-ఉమ్రపాద గేజ్ మార్పిడి (జీసీ) సెక్షన్లో 9.20 కిలోమీటర్ల పొడవున ఒక రైల్-ఓవర్-రైల్ ఫ్లయ్ఓవరును నిర్మించడానికి భారతీయ రైల్వేలు ఆమోదం తెలిపింది. ఆర్ఓఆర్ నిర్మాణానికి రూ.344.38 కోట్లు ఖర్చు చేస్తారు. ముంబయి-వడోదరా ప్రధాన మార్గానికి తూర్పు దిశలో కోశాంబ-ఉమ్రపాద సెక్షను ఉంది. దీని గేజ్ మార్పిడి పనులను ఇప్పటికే కొంత పూర్తి చేశారు.

సరకు రవాణాకంటూ ప్రత్యేక కారిడార్‌ను ఏర్పరిచినందువల్ల, గేజ్ మార్పిడి చేసిన మార్గాన్ని ప్రధాన మార్గంతో నేరుగా నేల మీద నుంచి దాటి పోయేటట్టు సంధానించే వీలు లేదు. ఆమోదం తెలిపిన రైల్ ఓవర్ రైల్ ఫ్లయ్ఓవర్ ఈ సమస్యను పరిష్కరించి, జీసీ సెక్షనును ముంబయి-వడోదరా ప్రధాన మార్గంతో నిరాటంకంగా కలపడానికి దోహద పడుతుంది. దీంతో ఈ కీలక దారుల్లో రైళ్లు ఏ అడ్డంకీ లేకుండా సురక్షితంగా సాగిపోయేందుకు అవకాశం లభిస్తుంది. ఫలితంగా గేజ్ మార్పిడి ప్రాజెక్టు ప్రయోజనాలు సంపూర్ణంగా సిద్ధిస్తాయి.

తూర్పు రైల్వే పరిధిలో భాగల్పూర్ బైపాస్ (13.38 కి.మీ.)కి అనుమతి

రూ. 303.20 కోట్లతో తూర్పు రైల్వేలో 13.38 కిలోమీటర్ల పొడవున భాగల్పూర్ ఉపమార్గ నిర్మాణానికి కూడా మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ బైపాస్.. బారాహాత్-భాగల్పూర్ సెక్షన్లోని గోనుధామ్ మజిలీని భాగల్పూర్-సాహిబ్‌గంజ్ సెక్షన్లోని సాబూర్తో కలుపుతుంది. ఫలితంగా భాగల్పూర్ జంక్షన్లో రద్దీ తగ్గుతుంది.ప్రస్తుతం, బారాహాత్-భాగల్పూర్ సెక్షన్లో సామర్థ్య ఉపయోగం 125 శాతానికి మించిపో యి, తీవ్ర రద్దీకి దారి తీస్తోంది. బారాహాత్-భాగల్పూర్, భాగల్పూర్-సాహిబ్‌గంజ్ సెక్షన్ల మధ్య తిరిగే రైళ్లు భాగల్పూర్లో ఇంజన్లను వెనక్కి మరలించుకోవాల్సివస్తోంది. ఇది ఆటంకానికీ, నిర్వహణ ప్రభావవంతంగా లేకపోవడానికీ కారణం అవుతోంది. ఇప్పుడు ఉపమార్గానికి ఆమోదం తెలిపినందువల్ల, సమయపాలనతోపాటు నిర్వహణ కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో మెరుగుపడుతుంది.ఈ మౌలిక సదుపాయాల పనులు గుజరాత్, బీహార్లలో రైలు ప్రయాణ సదుపాయాన్ని బలోపేతం చేసి, భద్రతను పెంచి, రద్దీని తగ్గించి రైళ్ల రాకపోకల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. దేశంలో నానాటికీ పెరుగుతున్న ప్రయాణికుల అవసరాల్నీ, సరకు రవాణా అవసరాల్నీ తీర్చేందుకు సామర్థ్యాన్ని పెంచడానికీ, నెట్‌వర్కు పరంగా రద్దీ తలెత్తకుండా చూడడానికీ రైల్వే శాఖ నిరంతర ప్రాధాన్యాన్ని ఇస్తోంది.

# గ్రామీణ మహిళలకు కొత్త అవకాశాలను, సాధికారతను కల్పించే 'నమో డ్రోన్ దీదీ' పథకం

న్యూఢిల్లీ, మార్చి 26 వ్యవసాయ అవసరాల కోసం (ఎరువులు, పురుగు మందుల వినియోగం) రైతులకు అద్దె సేవలను అందించడానికి ఎంపిక చేసిన మహిళా స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీలు) డ్రోన్‌లను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 'నమో డ్రోన్ దీదీ' పథకాన్ని కేంద్ర రంగ పథకంగా ఆమోదించింది. దీని కోసం 2023-24 నుంచి 2025-26 కాలానికి రూ. 1261 కోట్ల వ్యయాన్ని కేటాయించింది. డ్రోన్‌ల కొనుగోలు కోసం మహిళా స్వయం సహాయక సంఘాలకు డ్రోన్, దాని అనుబంధ పరికరాల ఖర్చులో 80 శాతం (గరిష్టంగా రూ. 8 లక్షల వరకు) కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తుంది. డ్రోన్ కొనుగోలుకు అయ్యే మిగిలిన మొత్తాన్ని (సబ్సిడీని తగ్గించిన తర్వాత మిగిలిన కొనుగోలు వ్యయం) క్లస్టర్ స్థాయి సమాఖ్యలు (సీఎల్ఎఫ్‌లు), జాతీయ వ్యవసాయ మౌలిక సదుపాయాల ఫైనాన్సింగ్ సౌకర్యం కింద 3 శాతం వడ్డీ రాయితీతో రుణం పొందవచ్చు.

నమో డ్రోన్ దీదీ పథకం కింద ద్రవరూప ఎరువులు, పురుగుమందులను పిచికారీ చేయడానికి అవసరమైన స్ప్రే అసెంబ్లీతో కూడిన ప్రాథమిక డ్రోన్‌ను ఒక ప్యాకేజీగా సరఫరా చేస్తారు. ఈ ప్యాకేజీలో అదనంగా 4 స్పేర్ బ్యాటరీ సెట్లు, ఒక స్పేర్ ప్రొపెల్లర్ సెట్, నాజిల్ సెట్, డ్యూయల్ ఛానల్ ఫాస్ట్ బ్యాటరీ ఛార్జర్, బ్యాటరీ ఛార్జర్ హబ్, డ్రోన్ పైలట్‌కు 15 రోజుల శిక్షణ, డ్రోన్ అసిస్టెంట్ శిక్షణ, ఒక సంవత్సరం సమగ్ర బీమా, 2 సంవత్సరాల వార్షిక నిర్వహణ ఒప్పందం, వర్తించే జీఎస్టీ ఉన్నాయి.

ఈ 15 రోజుల డ్రోన్ పైలట్ శిక్షణా కార్యక్రమంలో డ్రోన్ పైలట్ లైసెన్సు పొందడా నికి తప్పనిసరి శిక్షణ, ఎగిరేం దుకు సిద్ధం చేయడం, చిన్నపాటి మరమ్మతులు, నిర్వహణ, అలాగే పురుగుమందులు, ద్రవ ఎరువులను పిచికారీ చేయడానికి డ్రోన్‌లను నడపడంలో ప్రత్యక్ష శిక్షణ ఉంటాయి.

ఎరువుల శాఖ అందించిన సమాచారం ప్రకారం 2023-24లో ప్రముఖ మందుల సంస్థలు నమో డ్రోన్ దీదీ పథకం కింద స్వయం సహాయక బృందాల డ్రోన్ దీదీలకు 500 డ్రోన్‌లను పంపిణీ చేశాయి. ఈ డ్రోన్ దీదీలందరికీ డీజీసీఏచే గుర్తింపు పొందిన రిమోట్ పైలట్ సంస్థల వద్ద శిక్షణ అందించారు. రాష్ట్రాల వారీగా వివరాలు కింది అనుబంధంలో ఉన్నాయి.

నమో డ్రోన్ దీదీ పథకం కింద ప్రధాన ఎరువుల సంస్థలు అందించిన ఈ 500 డ్రోన్లపై, బెంగళూరులోని వ్యవసాయ అభివృద్ధి, గ్రామీణ పరివర్తన కేంద్రం (ఏడీఆర్‌టీసీ) డ్రోన్ కార్యకలాపాల ఆర్థిక, వ్యాపార సాధ్యాసాధ్యాలపై ఒక అధ్యయనాన్ని నిర్వహించింది.

ఈ అధ్యయనం ప్రకారం గతంలో స్వయం సహాయక బృందాలు ప్రధానంగా వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమై ఉండేవి. అయితే వారికి అందించిన డ్రోన్ల రాకతో డ్రోన్ సాంకేతిక వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో భాగస్వా మ్యం అయ్యే అవకాశాలు పెరిగాయి. డ్రోన్ల వాడకం వల్ల వారి పనితీరు, ఉత్పాదకత పెరిగింది. మొత్తమ్మీద ఈ డ్రోన్ల వాడకం వల్ల స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు వైవిధ్యభరితంగా మారాయి. ఇది వ్యవసాయ పద్ధతులను మెరుగు పరచడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆదాయ అవకాశాలను పెంచినట్లు ఈ అధ్యయనం వెల్లడించింది.

ఎల్ఎఫ్‌సీల ద్వారా డ్రోన్‌లు అందించిన స్వయం సహాయక సంఘాల రాష్ట్రాల వారీ వివరాలు కింది విధంగా ఉన్నాయి.

# గనుల తవ్వకంతో ప్రభావితమైన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, మార్చి 26 జిల్లా ఖనిజ ఫౌండేషన్ (డీఎంఎఫ్) ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు ప్రతిబింబమని, గనుల తవ్వకం వల్ల ప్రభావితమైన ప్రజలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. 'డీఎంఎఫ్ సదస్సు-2026' ముగింపు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డీఎంఎఫ్‌తో సంబంధం ఉన్న అధికారులు అందరూ గనుల ప్రాంతాలకు సమీపంలోని గ్రామాల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలి" అని సూచించారు.

గనుల తవ్వకం ప్రభావిత ప్రాంతాల్లో పారదర్శకత, జవాబు దారీతనం, సమ్మిళిత అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ... ఈ రెండు రోజుల సదస్సు ఈ రోజు న్యూఢిల్లీలో ముగిసింది.

నేటి చర్చలు డీఎంఎఫ్ పోర్టల్, డేటా ఆధారిత ప్రణాళికలపై ప్రధానంగా దృష్టి సారించాయి. నిజ-సమయ పర్యవేక్షణ, పారదర్శకత కోసం డీఎంఎఫ్ పోర్టల్ 2.0 ప్రదర్శనతో పాటు, రాష్ట్రాలు తమ క్షేత్రస్థాయి అనుభవాలను పంచుకున్నాయి. లక్షిత కార్యక్రమాల కోసం పీఎంకేకేకేవై కింద బేస్‌లైన్ సర్వేలు, ప్రభావ అంచనా, ప్రాధాన్య రంగాల్లో గరిష్ట సామర్థ్యాన్ని సాధించడం... జాప్యాన్ని తగ్గించడానికి నిధుల విడుదల, పారదర్శకతను కొనసాగించడం... ఆడిట్‌లు, సమాచార వెల్లడి, సామాజిక భాగస్వామ్యం ద్వారా సుస్థిర పాలనకు ప్రాధాన్యతమివ్వడం వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి.

మోడల్ జిల్లాలు, ర్యాంకింగ్ భావన ప్రధానంగా జవాబు దారీతనం, మెరుగైన ఫలితాలను ప్రోత్సహించడానికి మోడల్ డీఎంఎఫ్ జిల్లాలను అభివృద్ధి చేయడం, పనితీరు ఆధారిత ర్యాంకింగ్‌లను ప్రవేశపెట్టడం గురించి ప్రస్తావించారు.

డీఎంఎఫ్ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడం కోసం ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి ఈ సదస్సు ఒక వేదికగా ఉపయోగపడింది.డీఎంఎఫ్ ప్రాజెక్టుల అమలు సమాజ కేంద్రితమై ఉండాలని ఉన్నత నాయకత్వం స్పష్టం చేసింది.గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ, అన్ని డీఎంఎఫ్ ప్రాజెక్టులను స్థానిక సమాజాల అవసరాలు, ఆందోళనలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ ప్రణాళికను రూపొందించి, అమలు చేయాలని స్పష్టం చేశారు.

# జల జీవన్ మిషన్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలతో సంస్కరణల అనుసంధాన అవగాహన ఒప్పందాలు

న్యూఢిల్లీ, మార్చి 26 జల్ జీవన్ మిషన్ 2.0 కింద దేశవ్యాప్తంగా సంస్కరణల అమలు కొనసాగింపులో భాగంగా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలు ఈరోజు కేంద్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాల ద్వారా స్థిరమైన, పారదర్శకమైన సమాజ ఆధారిత గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థను అమలు చేయడానికి ఏర్పాటు చేసిన సంస్కరణల వ్యవస్థ పట్ల తమ నిబద్ధతను ప్రకటించాయి.

జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన తాగునీరు, పారిశుద్ధ్య విభాగం (డీడీడబ్ల్యూఎస్) కార్యాలయంలో కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సి.ఆర్. పాటిల్ సమక్షంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ తో అవగాహన ఒప్పందం కార్యక్రమానికి ఆయనతో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, సైన్స్, టెక్నాలజీ మంత్రి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కేంద్ర తాగునీరు-పారిశుద్ధ్య విభాగం సంయుక్త కార్యదర్శి (నీటి విభాగం) శ్రీమతి స్వాతి మీనా నాయక్ ఈ అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు.

కేంద్ర-రాష్ట్రాల సహకారంలో ఒక కీలక ఘట్టంగా.. మధ్యాహ్నం 12:30 గంటలకు ఒడిశా రాష్ట్రంతో ఈ అవగాహన ఒప్పందం జరిగింది. ఒడిశా ముఖ్యమంత్రి శ్రీ మోహన్ చరణ్ మాఝీ వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒడిశా గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, తాగునీటి శాఖ మంత్రి శ్రీ రబీ నారాయణ్ నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి అను గార్గ్, అభివృద్ధి కమిషనర్, అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవరంజన్ కుమార్ సింగ్, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ సంజీవ్ కుమార్ మిశ్రా సహా రాష్ట్రానికి చెందిన ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

కేంద్ర తాగునీరు,పారిశుద్ధ్య విభాగం సంయుక్త కార్యదర్శి (నీటి విభాగం) శ్రీమతి స్వాతి మీనా నాయక్, ఒడిశా పంచాయతీరాజ్, తాగునీటి శాఖ కమిషనర్, కార్యదర్శి శ్రీ గిరీష్ ఎస్.ఎన్ ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒడిశా



ప్రభుత్వ ప్రధాన నివాస కమిషనర్ శ్రీ విశాల్ గగన్ ఒప్పంద పత్రాలను పరస్పరం మార్పిడి చేశారు.


కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సి.ఆర్. పాటిల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, జల జీవన్ మిషన్ కింద ఇప్పటికే కోట్ల సంఖ్యలో గ్రామీణ ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చామని పేర్కొన్నారు. జల జీవన్ మిషన్ 2.0 ద్వారా పాత మౌలిక సదుపాయాల్లోని లోపాలను సవరించడం, మిగిలిన ఇళ్లకు నీటి సౌకర్యం కల్పించడం, సుస్థిరమైన, నమ్మదగిన నీటి సరఫరా వ్యవస్థలను నిర్మించడంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నామని ఆయన వివరించారు. పూర్తయిన తాగునీటి పథకాలను సరైన పత్రాలతో అధికారికంగా గ్రామ సంఘాలకు అప్పగించడం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. నీటి సరఫరా వ్యవస్థల సమర్థ నిర్వహణ, పర్యవేక్షణ కోసం సమాజ ఆధ్వర్యంలోని నీటి నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఫీల్డ్ టెస్ట్ కిట్ల ద్వారా నీటి నాణ్యతను పరీక్షించడంలో మహిళలకు శిక్షణ ఇచ్చి వారికి సాధికారత కల్పించవలసిన అవసరాన్ని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. ఈ మిషన్ ఇప్పటికే సుమారు 9 కోట్ల మంది మహిళలకు నీటిని మోసుకొచ్చే భారం నుంచి విముక్తి కలిగించిందని, ఇది ఒక గొప్ప సామాజిక మార్పు అని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికి నీరు) లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 'వికసిత భారత్ 2047' సాధనలో ఆంధ్రప్రదేశ్ తనవంతు సహకారం అందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి సరఫరాలో పైపుల వినియోగం, బిందు సేద్యాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై ప్రధానమంత్రి ప్రత్యేకంగా దృష్టి పెట్టారని ఆయన వివరించారు. జల సంచయ్ సే జన్ భాగీదారి (నీటి నిల్వలో ప్రజా భాగస్వామ్యం) ద్వారా నీటి వనరుల సుస్థిరత అవసరాన్ని ఆయన ప్రముఖంగా పేర్కొన్నారు. నీటి సంరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు. పథకం అమలును వేగవంతం చేయడానికి.. నిధుల సద్వినియోగం కోసం జిల్లా కలెక్టర్లు, అధికారులతో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ఆయన రాష్ట్రాన్ని కోరారు. ఈ మిషన్ విజయవంతం కావడానికి భారత ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

జల జీవన్ మిషన్ 2.0 ను సమర్థవంతంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఈ మిషన్ గడువును పొడిగించినందుకు ప్రధానమంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించే లక్ష్యం వైపు వేగంగా అడుగులు వేసే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించే ఈ మిషన్ ఒక సమగ్రమైన కార్యక్రమం అని రాష్ట్ర నాయకత్వం అభివర్ణించింది. ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇది విప్లవాత్మక మార్పులు తెస్తుందని వారు పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ఈ మిషన్ పూర్తి అయ్యేలా అమలును వేగవంతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు సర్వసిద్ధంగా ఉందని వారు హామీ ఇచ్చారు. నమ్మదగిన, సుస్థిరమైన, హామీతో కూడిన తాగునీటి సేవలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వారు పునరుద్ఘాటించారు. సేవలందివ్వడం, సుస్థిరత, సమాజ భాగస్వామ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతూ.. మిగిలి ఉన్న లోపాలను సవరించడానికి భారత ప్రభుత్వం నిరంతర సహకారం అందించాలని కోరారు. ప్రతి ఇంటికి కుళాయి నీరు అందించడం రాష్ట్ర అభివృద్ధిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ముఖ్యమంత్రి చెప్పారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేయాలని భావిస్తున్న తాగునీరు, సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని చూడటానికి, వాటిని ప్రారంభించడానికి రాష్ట్రానికి రావాలని కేంద్ర నాయకత్వాన్ని ఆయన ఆహ్వానించారు.

ఒడిశా ముఖ్యమంత్రి శ్రీ మోహన్ చరణ్ మాఝీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం మధ్య జరిగిన ఈ అవగాహన ఒప్పందం.. 'హర్ ఘర్ జల్' లక్ష్యాన్ని చేరుకోవడానికి, వికసిత భారత్'శ్రీ సాధనకు ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. జల జీవన్ మిషన్ 2.0 కింద ప్రతి ఇంటికీ నీటి సౌకర్యం, సుస్థిర సేవలను అందించడానికి కేంద్రం అందిస్తున్న నిరంతర సహకారాన్ని ఆయన అభినందించారు. సమాజ భాగస్వామ్యం, ఆర్థిక సుస్థిరత, నిర్వహణ, పర్యవేక్షణ, సమర్థవంతమైన నిఘాపై ప్రత్యేక దృష్టి పెడుతూ రాష్ట్రంలో ఈ మిషన్‌ను అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. సమగ్ర నిర్వహణ విధానం, సమన్వయంతో కూడిన అమలు ప్రయత్నాలు దీనికి అండగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు.

ఆస్తుల బలోపేతం, డిజిటల్ అనుసంధానం కోసం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. నీటి సరఫరా ఆస్తులను 'సుజల్ భారత్' వేదికపై నమోదు చేస్తున్నామని, పర్యవేక్షణలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి ప్రతి గ్రామానికి ప్రత్యేక సుజల్ గ్రామ్ ఐడి కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. 'వసుధ' హెల్ప్‌లైన్, వాట్సాప్ మాధ్యమాల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామ నీటి, పారిశుధ్య కమిటీల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆయన వివరించారు.





# శ్రీరామ రామ రామేతి"



"శ్రీరామనవమి" హిందువులకు ఒక ముఖ్యమైన పండుగ. భారతీయ సంస్కృతిలో పండుగలు మనిషి జీవన విధానాన్ని సరిదిద్దే ఆధ్యాత్మిక సందేశాలు. అలాంటి మహత్తర పండుగల్లో శ్రీరామనవమి ఒకటి. శ్రీరామ నవమిని భారతదేశం అంతటా విభిన్న ఆచారాలు, సంప్రదాయాలతో జరుపుకుంటారు. వీటిలో ఉపవాసం, ప్రార్థన, గానం, రామాయణ పారాయణాలు , ఆలయ సందర్శనలు, ఊరేగింపులు, సంగీత లేదా నాటక ప్రదర్శనలు వంటి భక్తి కార్యక్రమాలు ఉంటాయి. దానధర్మాలు, సామూహిక భోజనాలు కూడా నిర్వహిస్తారు. ఈ పండుగ రాముని సద్గుణాలను స్మరించుకోవడానికి ఒక సందర్భం. ఈ రోజున అయోధ్యలోని రామ మందిరంలో, భారతదేశం అంతటా ఉన్న అనేక రామ దేవాలయాలలో ముఖ్యమైన వేడుకలు జరుగుతాయి . రాముడు, సీత , లక్ష్మణుడు మరియు హనుమంతుని రథయాత్రలు అనేక ప్రదేశాలలో జరుగుతాయి. అయోధ్యలో, చాలా మంది పవిత్రమైన సరయూ నదిలో స్నానం చేసి , ఆపై రామ దేవాలయాన్ని సందర్శిస్తారు. త్రేతాయుగంలో, కర్కాటక లగ్నంలోని చైత్ర శుద్ధ నవమి నాడు, మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు శ్రీరాముడు జన్మించాడు. ప్రజలు ఆ మహనీయుని జన్మదినాన్ని పండుగలా జరుపుకుంటారు. పద్నాలుగేళ్ల వనవాసం, రావణ సంహారం అనంతరం శ్రీరాముడు సీతాదేవితో కలిసి అయోధ్యలో సింహాసనాన్ని అధిష్టించాడు. ఈ శుభకార్యం కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని నమ్ముతారు. శ్రీ సీతారాముని కళ్యాణం కూడా ఈరోజే జరిగిందన్న పురాణ ప్రతీతి ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలంగాణలో భద్రాచాలమందు సీతారాముని కళ్యాణ వేడుకను అత్యంత వైభవంగా జరుపుతుంటారు. శ్రీరాముడు త్రేతాయుగంలో అయోధ్యలో దశరథ మహారాజుకు జన్మించాడు. శ్రీరాముడు పితృవాక్యమును పాటించుట కొరకై, పదునాలుగు సంవత్సరములు అరణ్యవాసము, రావణ సంహారము తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. తండ్రి దశరథ మహారాజు మాట కోసం రాజ్యాన్ని వదలి అరణ్యవాసం చేసిన విధానం, అన్నదమ్ముల మధ్య అపూర్వమైన అను బంధం, సీతమ్మ పై విశ్వాసం, ప్రజల పట్ల రాజధర్మం ఇవన్నీ శ్రీరాముని మహోన్నత వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాయి. తెలంగాణలోని భద్రాద్రి రామాలయంలో, ప్రతి ఏటా చైత్ర శుద్ధ నవమి నాడు మిథిలా స్టేడియంలో లక్షలాది భక్తుల సమక్షంలో ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో ఈ కల్యాణోత్సవం కన్నుల పండువగా జరుగుతుంది. "శ్రీరామనవమి"' సీతారామకళ్యాణం చూసేందుకు భద్రాద్రికి వెళ్ళడానికి అందరికి సాధ్యపడని విషయం విదితమే. ఎవరికీ వారు ఆనవాయితీ ప్రామాణికముగా శ్రీ సీతారాముల కళ్యాణం జరుపుకోవడానికి ముందుగా వాకిటముందు రంగు రంగు ముగ్గులతో, గుమ్మాలను మామిడి తోరణాలతో అలంకరించి, ఇంటిల్లిపాది తలంటుకుని పట్టు వస్త్రాలు ధరించడం భద్రాద్రిలో జరుగుతున్న శ్రీ సీతారాముల కళ్యాణం రేడియోలో వింటూ, టి.వి.లలో తిలకిస్తారు. వీధీ వీధీలో ఉన్న దేవాలయాల్లో జరిపే శ్రీ సీతారాముల కళ్యాణం తిలకిస్తూ ఇంకొందరు జరుపుకొంటారు. శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలను వారం రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయా లను పందిళ్ళు వేసి, పువ్వులతోనూ, మామిడి తోరణాలతో, విద్యుత్ దీపాలం కరణతోనూ, సర్వంగా సుందరంగా అలంకరించి కళ్యాణ వేడుకలు ఘనంగా జరుపుతుం టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ ఏడాది కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మో త్సవాలు మార్చి 26 నుండి ఏప్రిల్ 5 వరకు జరుగుతాయి. అత్యంత వైభవంగా జరిగే సీతారాముల కళ్యాణం ఏప్రిల్ 1, 2026న (శ్రీరామ నవమి మరుసటి రోజు) రాత్రి వెండి వెన్నెల్లో నిర్వహించనున్నారు.

ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలంగాణా లోగల భద్రాచలమందు సంప్రదాయంగా, సీతారామకళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా వధూవరులైన . శ్రీ సీతారాములు ఒకరికొకరు శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచడం, తదుపరి శ్రీరాముడు సీతమ్మ మేడలో మంగళసూత్రం కట్టడం, తలంబ్రాల పోసుకోవడం... ఇలా ఈనాటి తెలుగింట జరిగే వివాహంలాగానే సీతారాముల కళ్యాణం జరుగుతుంది. ఆ రోజున జరిపే సీతారామ కళ్యాణం కనులార చూసి తరించాలని లక్షలాదిగా ప్రజలు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రాంతాలవారే కాకుండా దేశ విదేశాల నుండి తరలి వస్తుంటారు. , తెలంగాణా ముఖ్యమంత్రి అధికారికంగా సీతారాములకు నూతన వస్త్రాలతో, ముత్యాల తలంబ్రాలను తలమీద పెట్టుకుని తీసుకుని వస్తారు. ఆ సీతారామ కళ్యాణంతో లోకమ ంతా సుభిక్షం గా ఉంటుందని ప్రతీతి. తదుపరి నైవైద్య ంగా బెల్లం కలిపిన పాన కం, అందులో వారి వారి ఆనవాయితీనీ బట్టి మిరియాలు, జీలకర్ర, యాలుకులు కలుపుతుంటారు. ఇంకా చలువ కలిగేం దుకు, బెల్లంతో కలిపిన చలిమిడి మరియు పెసర వడపప్పు నైవైద్యంగా సమర్పించిన అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు ప్రసాదంగా అందిస్తారు. వీటిని భక్తులు సేవించడం ద్వారా నిక్షిప్తమై ఉన్న ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయంటారు ఆయుర్వేద వైద్య నిపుణులు.

## శ్రీరాముని అవతార ప్రాశస్త్యం:

పరిత్రాణాయ సాధునాం వినాశాయ చ దుష్కృతామ్ ।.
ధర్మ సంస్థా పనార్థా య సంభవామి యుగే యుగే ॥.

అనేది భగవద్గీతలోని (4.8) ప్రసిద్ధ శ్లోకంలో భాగం. దీని అర్థం "సాధువులను (మంచివారిని/ధర్మపరులను) రక్షించడం కోసం". సజ్జనులను కాపాడి, దుష్టులను శిక్షించి, ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రతి యుగంలోనూ తాను అవతరిస్తానని, ఆ విధంగా నాడు త్రేతాయుగములో శ్రీ మహా విష్ణువు శ్రీరామచంద్రుడుగా జన్మించి రావణ సంహారం కావించిన శ్రీ సీతారాముల చరిత్ర మార్గనిర్దేశం అంటారు. ఏ యుగంలో నైనా భగవంతుడు అవతార పురుషుడుగా జన్మించి మానవజన్మకు ఉన్న ఔన్నత్యాన్ని పునరుద్ధరించడానికి, అన్ని జన్మలకన్నా మానవజన్మ గొప్పదనీ, అంతటి మహోన్నత జన్మ పొందిన మానవులు ఆదర్శవంతంగా ఎలా ఉండాలో, రామాయణ గ్రంథంలో తెలుపబడింది. జన్మనిచ్చిన తల్లి తండ్రికీ కుమారులకు, అన్నదమ్ములకు, భార్యాభర్తలకు గల అనుబంధాలనూ తెలిపిన విధానం, ఇంకా పాలితులకు, ప్రజలకు గల సంబంధాలను శ్రీ రామచంద్రుని వ్యక్తిత్వం, యావత్ మానవాళికి మార్గ నిర్దేశంగా రామాయణంలో చూపినంత గొప్పగా మరే గ్రంథంలో చూపలేదంటారు. సమర్థవంతంగా పాలకులు నడిపిన రాజ్యాన్ని, నేటికి రామరాజ్యంగా అభివర్ణిస్తూ ఉంటారు.

అలాంటిది నేటి సమాజంలో అనుబంధాలకు తావు లేదు. కలియుగంలో మానవ సంబంధాల మృగ్యమైన నేపథ్యం. ఇక పాలకులకు అధికారం చేజిక్కితే అంతటా అవినీతి, బంధుప్రీతి, అక్రమాలు, ప్రజాశ్రేయస్సు కాంక్షించే పాలకులు కనపడరు. సమాజములో అధికారం కోసం కన్నతండ్రిని సైతం మట్టుపెట్టే కుసంస్కృతి. సభ్య సమాజం తలదించుకునే విధముగా యువతీ యువకులు పాశ్చాత్య నాగరికత మోజులో పడి వ్యవహరిస్తున్నతీరు శోచనీయం.

స్త్రీలు పురుషునితో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్న స్త్రీని వినోద, విలాస వస్తువుగా చూపించే నైజం నేటికి కొనసాగిస్తూనే ఉండటం గమనార్హం. ఇక ప్రకృతి సిద్ధంగా లభించిన పంచభూతాలైన భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం సృష్టిలో జన్మించిన సకల జీవ రాశులకు ఈ చరాచర సృష్టిలో భాగం ఉందన్న జ్ఞానానికి తిలోదకాలు. ఆధునీకరణ పేరుతొ నదులు, సముద్ర జలాల్ని, భూమి పాతాళ అంచుల వరకు త్రవ్వుకుంటూ అడవులను నరుకుతూ పోతూ, వాటి స్తానములో ఆకాశ హర్మ్యాలు, కాంక్రీట్ బిల్డింగ్ లు, ఎక్కడ చూసినా ఆకాశాన్ని అంటే సెల్ టవర్లు, వికృతకేళికి పరాకాష్ట. బక్షకులకు బోజ్యంగా జంతువులను చంపి ఆహారంగా భుజించటం, ఇంకా సృష్టి వినాశనానికి అనేకానేక క్రొత్త పుంతలు తొక్కుతూ, మానవుడు అన్నీ తానే, అంతా నేనే అనే ఆధిపత్యముతో స్వార్థంతో చంద్ర మండలానికి సైతం రహదారి వేస్తుంటే, ఇక పశు పాక్ష్యాదులకు జీవించే స్తావరం ఏది ? ఈ విధంగా పర్యావరణం మొత్తం రోజు రోజుకు దిగజార్రి సమాజం నడుస్తున్న తీరు, ప్రకృతి విలయ తాండవం ఈ దుస్తితికి కారణమేమో అని సర్వత్రా ఆందోళనకరం రామాయణం నేర్పే గొప్ప విలువలు. "రామరాజ్యం" అనే పదం . ప్రజలు సుఖసంతోషాలతో జీవించే సమాజం, న్యాయం, ధర్మం నిలిచే రాజ్యం, అదే రామరాజ్యం. అలాంటి సమాజం కోసం ప్రతి ఒక్కరుకూడా నిజాయితీ, కర్తవ్యబద్ధత పాటించాలి. మహాత్మా గాంధీ కూడా స్వాతంత్ర్యానంతరం భారతదేశం రామరాజ్యంగా విలసిల్లాలని భావించాడు.

## రామభక్తిలో ది గ్రేట్ లెజెండ్ "బాపూజీ"

భారతదేశంలో నేడు అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవితం, భరత జాతికి బాపూజీ అందించిన జీవన ఫలం. భారత జాతి పిత బాపుజీ నిత్య ప్రార్థనలు శ్రీ రాముడే. అంతేగాక మహాత్ముడి రామ నామ జపంలో, హిందూ, ముస్లిం మత సామరస్య వాంఛ కుడా అంతర్లీనంగా ఉండేది. "రఘుపతి రాఘవ రాజారాం పతీత పావన సీతారాం "ఈశ్వర అల్లా తెరేనాం, సబ్ కో సమ్మతి దే భగవాన్ ! అంటూ ప్రార్థించే వారనీ, చివరికి మతోన్మాది నాథురాం వినాయక్ గాడ్సే తుపాకీగుళ్ళతో నేల కొరిగి కూడా "హేరాం " అంటూనే చివరి శ్వాస విడిచారంటారు. శ్రీ రామ మంత్రం జపించడం ద్వారా ఎంతటి ఆధ్యాత్మిక శక్తిని పొందగలరో తెలుసుకుందాం.

**శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే,**
**సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే'**

ఈ శ్లోకాన్ని జపించడం వల్ల వెయ్యి నామాలతో సమానమైన పుణ్యఫలం లభిస్తుందని, మనసులో ఆనందం, ప్రశాంతత కలుగుతాయని, మూడుసార్లు స్మరిస్తే విష్ణు సహస్రనామ పారాయణ ఫలితం, శివసహస్రనామ ఫలితం కూడా లభిస్తుందని పురాణ ప్రతీతి. "శ్రీరామ" నీనామం "మేమి రుచిర, ఎంతొరుచి, ఎంతొ రుచి" అని హిందువుల సంప్రదాయంలో జపిస్తారు. అత్యంత శక్తివంతమైన . ఈ రామనామం జపించడం వల్ల మానవులకు జ్ఞానాన్ని, నిరపేక్షతను ప్రసాదిస్తుందంటారు. రామాయణం కేవలం ఇతిహాసం మాత్రమే కాదు, ఉత్తమోత్తమ గ్రంథం. జీవితంలో ప్రతి వ్యక్తి రామాయణ గ్రంథం తప్పనిసరిగా చదివాలి. అందులోని ప్రతి అంశాన్ని ఆకళింపు చేసుకుని, తన జీవితంలో రామతత్వాన్ని ఆచరించినప్పుడే సమాజంలో శాంతి, న్యాయం, ధర్మం నిలబడుతుంది.

అదే శ్రీరామునికి నిజమైన పూజ. దేశంలోని ప్రజలంతా సిరిసంపదలతో, సుఖ సంతోషాలతో ఉంటే అది రామరాజ్యమని హిందువుల విశ్వాసం.

శ్రీ సీతారాములను స్ఫూర్తిగా ఆదర్శవం తంగా ఆచరించినప్పుడే, ప్రతి ఇల్లు అయోధ్య అవుతుంది, సమాజం రామరాజ్యం అవుతుంది. అందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు.

జై శ్రీరామ్
సర్వేజనాః సుఖినో భవంతు



-శారదా శృంగేరి
94902 61119

## శ్రీ రఘురామ కీర్తనం

రామ రామ శ్రీ రఘురామ
రామ రామ రాజీవ రామ
రామ రామ రాజా రామ
నిను వర్ణింపగ నా తరమా.
హనుమంతుని మదిలో కొలువై
భక్త శబరి మధుర ఫలమై
గుహుని నౌక దిక్సూచి నీవై
రామ భక్తుల బ్రోచిన రామ
నిను వర్ణింపగ నా తరమా .
త్యాగరాజు కీర్తనల స్వరముగ పలికి
రామదాసు పాటల పదముగ ఒదిగి
కుమ్మరి మొల్ల కలమున కదలి
రామ దాసుల బ్రోచిన రామ
నిను వర్ణింపగ నా తరమా.
జటాయువుకి మోక్షము ఒసగి
వానరులుకు
సంరక్షకుడిగ నిలచి
రామచిలుకను
ముదముతో పెంచి
ఉడుత భక్తి కి అక్కున చేర్చి
సర్వ జీవులను బ్రోచిన రామ
నిను వర్ణింపగ నా తరమ



-కందాళం రజనీకృష్ణ,
9487708043

## లోకాభిరామాయణం

లోకానికి మార్గం చూపిన కథ
ధర్మానికి దీపం వెలిగించిన గాథ
రాముని అడుగుల్లో నీతి నడిచింది
సీతమ్మ సహనంలో శక్తి వెలిగింది
అరణ్య మార్గాల్లో కష్టాలు ఎదురైనా,
ఆయన హృదయం ఎప్పుడూ వంగలేదు.
భక్తి, ప్రేమలతో బంధాలు నిలిపి,
ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాడు.
లక్ష్మణుని సేవలో అన్న ప్రేమ జ్వలించింది
హనుమంతుని భక్తి గగనమే చేరింది
రావణుని అహంకారం
రణరంగంలో కూలింది
ధర్మం చివరికి విజయంగా వెలిగింది
లోకాభిరాముడు
మన హృదయంలో ఉండగా..
అంధకారమేమీ మన దారి చేరదు.
రామాయణ గాథ శాశ్వత సత్యం
మన జీవనానికి మార్గదర్శకం.

-శాగంటి శ్రీకృష్ణ ,
హైదరాబాద్.

## సీఎం కప్-2025లో కరీంనగర్ కు తృతీయ స్థానం44 విభాగాల్లో 55 మెడల్స్ అభినందించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, మార్చి 26:(నేటినిజం ప్రతినిధి) సీఎం కప్-2025 పోటీల్లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. సుమారు 44 విభాగాల్లో 55 మెడల్స్ సాధించిన కరీంనగర్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అభినందించారు.సీఎం కప్ లో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు క్రీడా పోటీలను సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటినందుకు 79.4 పాయింట్లతో కరీంనగర్ జిల్లా మూడో స్థానాన్ని సొంతం చేసుకుంది. హైదరాబాదులో మంగళవారం నిర్వహించిన సీఎం కప్ విజేతల ఎంపిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా జిల్లా క్రీడాకారులు కప్ అందుకున్నారు.విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, కోచ్ లు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో జాతీయస్థాయిలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన కోచ్ లను, కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల సిబ్బందిని, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్ రెడ్డి, సభ్యులు రమేష్ రెడ్డి, యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిధారెడ్డి, కోచ్ లు పవన్, శ్రీకాంత్, సంపత్, విక్రం, సాయి, ఇందిరా, కిష్టయ్య రామకృష్ణ, వికాస్, శ్యాం పాల్గొన్నారు.

# వరల్డ్ లార్జెస్ట్ పార్టీ బిజెపి...



### తిరుగులేని శక్తిగా బిజెపి
### కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేశాం....
### గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేస్తాం...
### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

కరీంనగర్, మార్చి 26:(నేటినిజం ప్రతినిధి) నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ సిద్ధాంతంతో, ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా , వరల్డ్ లార్జెస్ట్ పార్టీగా , తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున డివిజన్లోని గుండి హనుమాన్ వద్ద నూతనంగా నిర్మించిన బిజెపి జెండా గద్దె , పార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రపదమంగా డివిజన్లో కాషాయ జెండా ఎగిరిందని, కార్పొరేటర్ గా సత్యనారాయణ రెడ్డి ఘన విజయం సాధించి, డివిజన్లో పార్టీ జెండా గద్దెను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉ ందన్నారు. నేడు బీజేపీ గల్లీ నుండి ఢిల్లీ వరకు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. బిజెపి మోది సర్కార్ పాలనతోనే నేడు దేశం సుభిక్షంగా ఉందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు , అగ్రరాజ్యాలు యుద్ధాలతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వం సుస్థిర పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలకు నేడు మోడీ ప్రభుత్వ పాలన విధానం దిక్సూచిగా మారిందన్నారు. భారతదేశం నేడు విశ్వ గురువు స్థాయికి చేరుకుందన్నారు. దేశ భవిష్యత్తు కోసం , ప్రజల సంక్షేమం , అభివృద్ధి, భద్రత కోసం బిజెపి నిరంతరం ఆలోచిస్తుందన్నారు. కానీ దేశంలోని అనేక పార్టీలు మాత్రం బిజెపి విధానాలకు భిన్నంగా ఉంటాయని , ఆయా పార్టీ లు ,మనం బాగుంటే చాలు, మన కుటుంబం బాగుంటే చాలు అనుకునే స్వార్థం తో నే నేటికీ రాజకీయాలు చేస్తున్నాయని ఘాటుగా విమర్శించారు. భవిష్యత్తు అంతా బిజెపి దేనని , కరీంనగర్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేసినట్టే , గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీమేయర్: వై. సునీల్ రావు,వెస్ట్ జోన్ అధ్యక్షులుజాడి బాల్ రెడ్డి, అధికార ప్రతినిధి: ఊగేల సుధాకర్ పటేల్, నాయకులుగుజ్జ శ్రీనివాస్,డివిజన్ వాసులు అట్ల జగన్ రెడ్డి, కుటాడి శ్రీనివాస్, విష్ణు వర్ధన్, ప్రశాంత్, స్వామి, ఆంజనేయులు, గంగసాని మునీన్దర్, దాసరి రాజి రెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

## శ్రీహరికోట స్పేస్ సెంటర్ సందర్శనకు విద్యార్థుల ఎంపిక



రాజన్న సిరిసిల్ల, మార్చి 26 నేటినిజం (ప్రతినిధి): అగస్త్య ఫౌండేషన్, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఇండియా కా మూన్‌షాట్" కార్యక్రమంలో భాగంగా వేములవాడ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 59 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శనకు ఎంపికయ్యారు.ఈ ఎంపిక లో భాగంగా వేములవాడ పట్టణంలోని పీఎం గర్ల్స్ ఉన్నత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులుఎం. చరణ్ తేజ, ఎస్. శివతేజ, ఎన్. రవితేజ, జీ. మణిశం కర్ గైడ్ టీచర్ చక్రపాణి అరుంధతి ఆధ్వర్యంలో గురువారం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెం టర్‌ను సందర్శిం చారు.ఈ పర్యటనలో విద్యార్థులు అంతరిక్ష పరిశోధనకు సంబంధించిన సాంకేతిక పురోగతిని ప్రత్యక్షంగా వీక్షించి విలువైన అవగాహన పొందారు. శ్రీహరికోట స్పేస్ సెంటర్ సందర్శనకు ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి శ్రీ దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బన్నాజీ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## డ్రంకన్ డ్రైవ్ లో 112 మందికి జరిమానాలు

### -వేములవాడ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

రాజన్న సిరిసిల్ల, మార్చి 26 నేటినిజం (ప్రతినిధి): వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, 112 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు గురువార. కోర్టులో ప్రవేశపెట్టారు. 86 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు, 26 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు ఎస్ఐ రామ్మోహన్ , ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com